50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No H. NL 18. ఏడ్రిపతి 50 పైసలు శుక్రవారం 1-8-1980

రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
ట్రంకురోడ్డు - ఏమ్లా హోటల్ ప్రక్కన
నెల్లూరు-3 ఫోన్: 2017
రెసి. 2027
అన్నిరకముల ఇనుపసామానులు,
విక్రయించబడును.
మరియు స్టీమ్ అనుబంధ సంస్థ
సౌత్ ఈస్ట్ కోల్ కంపెనీ ద్వారా
రాక్షసి బొగ్గు (కోల్) కొరకు
మమ్ములను సంప్రదించండి

జమీన్ రైతు

సంపుటి - 51 స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 31

శ్రీ వెంకటేశ్వర
ఫోటో స్టేట్
కాపీయింగ్ సెంటర్
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2
జెరాక్స్ ఫోటో స్టేట్
డూప్లికేటింగ్
టైప్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోన్ నెం : 2139
అన్నిరకములైన డాక్యుమెంట్లు,
మార్కుల జాబితాలు, సైన్సులు

కొండంత ప్రశ్న - కాబోయే కొత్తనాయకుడెవరు?



ఈ సమస్య దాదాపు పరిష్కారమైపోయినట్లే. ముఖ్యమంత్రిగా చెన్నారెడ్డిగారు తొలగిపోవడం ఖాయమైనట్లే. రాబోయే నాయకుడు ఎవరా అనేది కొండంతదేకాదు, జటిలమైన సమస్య కూడా. ... అసమ్మతీయులు పెట్టిన ఈ దరఖాస్తు ముఖ్యమంత్రి నిలాయించలేక పోయారు. అఖిలభారత కాంగ్రెస్ పరిశీలకుడు శ్రీ భీష్మ నారాయణసింగ్ 31 తేదీ హైదరాబాదు రావలసివుండగా, చెన్నారెడ్డిగారు 30 తేదీన సతీ సమేతంగా ఢిల్లీ పయనమయ్యారు. నిజంగా ఇది చిత్రమే. మొదట ఆయన ఢిల్లీకి పోదలచుకోలేదు. హైదరాబాదులో వుండే పరిష్కరించుకోదలచుకున్నారు. అటువంటిది ఏకాయెకి ఢిల్లీ బయలుదేరిపోయారంటే వరుగు గాక ఏమవుతుంది?

మంత్రివర్గ సహచరులమధ్య చర్చల కొందరు మంత్రులు ఢిల్లీకిపోయి రాజీనామా లేఖను స్వయంగా ఇందిరాగాంధీకి అందజేసిరమ్మని సలహాయిచ్చారట. ఒకరిద్దరేమో ఈసమయంలో రాజీనామా యివ్వడం బాగలేదు; బలం రుజువుచేసుకొన్నపిమ్మట యివ్వడం ఘనంగావుంటుందని అభిప్రాయం వెలిబుచ్చారట. మొదటి సలహాయే బాగుందనుకొని ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం కట్టబెట్టున్నారు. పత్రికలలో వచ్చిన ఈవార్తను ముఖ్యమంత్రి ఖండించారు. రాజీనామా యివ్వమని తనకు ఎవ్వరూ సలహాయివ్వలేదు అన్నారు. ఇక దానికి అవాదేముంది?

పరిస్థితి విషమించింది. అసమ్మతి వర్గంలోచేరిన కొందరుమంత్రులు పక్షి...

యోగం ఉందా:

అధికారవర్గంలో కిరస్తున్నారన్నారు, సంతకాలు చేసిన కొందరు శాసనసభ్యులు తిరుగుముఖంలో వున్నారన్నారు. సంఖ్యాబలానికి సంబంధించి ఇందిరాగాంధీ స్పష్టంగా ఒక

—కొరవ శివ శేషగో

కల్యాణి ఫిలింస్

కృష్ణ - కావేరి - కల్యాణి ఏ. సి. థియేటర్స్
రాఘవ సినీకాంప్లెక్స్, నెల్లూరు-1

సింహపురి చలన చిత్రాభిమానులకు విన్నూత, విశిష్ట కానుకలు

రామకృష్ణా సినీ స్టూడియోస్
రౌడీరాముడు కొంటెకృష్ణుడు
ఎన్. టి. రామారావు, శ్రీదేవి, బాలకృష్ణ, రాజ్యలక్ష్మి.
దర్శకత్వం : రాఘవేంద్రరావు.

రామకృష్ణా సినీ స్టూడియోస్
నిప్పు రవ్వ
ఎన్. టి. రామారావు, శ్రీదేవి.
దర్శకత్వం : కె. బాపయ్య.

తిరుపతి పిక్చర్స్
ప్రేమ సింహాసనం
ఎన్. టి. రామారావు, రతి, కె. ఆర్. విజయ.
దర్శకత్వం : బీరం మస్తాన్‌రావు.

లక్ష్మీ ఫిలిం కంబైన్స్
శ్రీవారి ముచ్చట్లు
అక్కినేని నాగేశ్వరరావు, జయసుధ, జయప్రద.
దర్శకత్వం : దాసరి నారాయణరావు.

సాయిబాబా ఫిలింస్
కేటుగాడు
మోహన్‌బాబు, సీమ.
దర్శకత్వం : దాసరి నారాయణరావు.

కౌముదీ ఆర్ట్స్
తాతయ్య ప్రేమలీలలు
చిరంజీవి, దీప, నూతన్‌ప్రసాద్, సీమ.
దర్శకత్వం : బి. వి. ప్రసాద్.

* మేనేజింగ్ పార్ట్‌నర్స్ :- మాగుంట సుబ్బరామరెడ్డి, సుధాకరరెడ్డి, శ్రీనివాసులురెడ్డి. *

తటిపట్టాయింపు

ధాన్యం విదతుదు పెంచవలసిన అవసరాన్నిగూర్చి, ముఖ్యమంత్రుల సమావేశంలో, ఆంధ్రా వ్యవసాయ శాఖమంత్రి శ్రీ యడ్లపాటి వెంకటరావు నిష్కారణంగా గట్టిగా వాదించారు. ఈవారం ఈరోజు కొత్త కాడు: ఏళ్ళుగా చేస్తున్నదే: ప్రతి శీతకాలమూ క్రమం తప్పకుండా ఆక్రందిస్తూ వున్నదే. ధరల నిర్ణయానికి ముందు కాని, ప్రభుత్వానికి కాని ఏమాత్రం చిత్తశుద్ధి వున్నా ఈ ఆందోళనకు, అందరికీ ఆస్కారమే వుండేదికాదు.

వ్యవసాయ ఖర్చులు క్వింటాలుకు 120 రూపాయలుగా నిర్ధారణచేయడం అవాస్తవికమని చెప్తూ ప్రభుత్వం గిట్టుబాటుగా ధరను నిర్ణయించకుంటే రైతులు వరిసాగును వదలి, లాభదాయకమైన వేరేపంటలు వేస్తారుమాని అని వెంకటరావుగారు హెచ్చరించాడు. ఏకొద్దిన మూ నా వర్షం ఆధారంగానో వరిసాగు అన్ని వరిగణనకు తీసుకున్నారని, అది అవాస్తవికమని వెంకటరావుచెప్పారు. రాష్ట్రంలో కాస్తపెత్తలు తీసిన కోస్తా మండల్లో వ్యవసాయఖర్చులు క్వింటాల్‌కు రూ. 121-48 అవుతుందని, ఎరువుందరలు పెరిగినతర్వాతఅయితే అదిగ్గా రూ. 126-46 పైసలకు పెరుగుతుందని, ఈ ఖర్చులను పరిగణనకు తీసుకుంటే ధాన్యందర క్వింటాల్ రూ 130 లు నిర్ణయించడం న్యాయమని వెంకటరావు వాదించారు. నాలుగు సంవత్సరాలక్రితం సాధారణంగా వరిపండించి, రైతు దెబ్బతిన్నారని, ధాన్యం ధరల నిర్ణయంలో ఈ అంశాన్నికూడా గమనించాలని వెంకటరావుగారు కోరారు. ధాన్యోత్పత్తి ఒకసంవత్సరం పుష్కలంగా వుండి మరొక సంవత్సరం వుండకపోవడం ఎంతైనా అవసరమని వెంకటరావు వాదించారు.

మంత్రి అయివకర్యాత పాత సంగతులు, పాత అనుభవాలు మరచిపోతారంటారు కాని ఈ ఉల్లిపాటి వెంకటరావు విషయంలో అది వర్తించదు. మంత్రిగాకాకుండా, ఒకరైతుగా రైతుపక్షంగా వాదించారాయన. రైతాంగం విషయంగా ఆయనకు ధన్యవాదాలు చెప్పాలి.

వెంకటరావుగారు వాదిస్తున్నారు: రైతులు అడుగుతున్నారు, ఆందోళన చేస్తున్నారు. కాని ఏం ప్రయోజనం? ఇవన్నీ చెవిటిముందు శంఖారావంలాగా వుంటున్నది. లేకుంటే రైతు ఈ విషయంగా నలిగిపోవలసిన అవసరమే వుండదు: ఈసారి పరిస్థితి కొంత ఆశాజనకంగా వుంది కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ రావు వీరేంద్ర పింగ్ రైతు పక్షపాతిగా కనపడుతారు: పక్షపాతికాకున్నా, రైతుకష్ట సుఖాలు తెలిసి, ఆతడిచ్చే కొంత సానుభూతి కంటాక్టుగా తోస్తుంది ప్రభుత్వానికీహాయిగా రైతుకు ఏదైనా చేయాలనే వుద్దేశ్యం వుంది. ముఖ్యమంత్రులందరూకూడా సుద్దరు ధర పెంచాలనే కోరుతున్నారు. అందువల్ల ఈసారి రైతుకు కొంత న్యాయం కలగవచ్చుననిపిస్తుంది.

పెంచడమంటే ఎంతో ధర లో ప్రభుత్వపక్షంలో వీరాభిమానులు పడికారు: క్వింటాల్ కనీసం రూ 120 లైనా వుండాలి. పుట్టి (8½ క్వింటాళ్ళు) పెయ్యిరూపాయలైనా లేనిదే రైతు ఇక సేద్యం చేయలేడు, బ్రతకలేడు. అందువల్ల అమాత్రమైనా నిర్ణయించడం న్యాయం. లేకుంటే రైతు ఇక వచ్చుగాకూడా వుండలేడు తిద్దుమూడా, పోరాటాలు చూస్తున్నాముగదా!

ఒక్కొక్కవ్యాపారిదగ్గిర వెయ్యి కొన్న, రాగి, వేరుశనగవంటి వ్యవసాయోత్పత్తులన్నిటికీ సరైన ధర నిర్ణయించి వాటి ఈనాడు ఏ పైరు పెట్టాలన్నా రైతుకు భయంగావుంది, వెనుకడుగు వేయాలనిపిస్తున్నది. వేరేరోజు ఒక ధరవుంటే,అమ్మేరోజు అదిపాతాళానికి పోతుంది; రైతు విలువైన త్రుంగి పోవలసినస్తుంది. అందువల్ల రైతు వీలైనకు ధర నిర్ణయించాలి; తాను ఏ పైరుపెడ్తే దమ్మకంగా తనవేతికి ఎంత వస్తుందో రైతుకు ముందే తెలిసేట్లు వుండాలి.

తటపటాయింపులకు స్వస్తి చెప్పి, రైతుకు గిట్టుబాటుగా సరైన ధరను నిర్ణయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ★

జనార్ధన్ రైతు

ఈ ధరలిట్లా మండిపోతుంటే ప్రభువులేమి చేస్తున్నారు?

పెరుగుట విరుగుటకొరకే వంటారు; కాని ధరలు పెరుగుట మరిమరీ పెరుగుటకే అన్నట్లుంది. ఎన్నికలవస్తున్నాయి, పోతున్నాయి; నాయకులు గద్దెయెక్కి, దిగుతున్నారు; ప్రభుత్వాలు వచ్చి పడి మారుతున్నాయి. కాని, పీటబ్బంటికీ అతీతంగా ధరలుమాత్రం పెరుగుతూ పోతూనే వున్నాయి.

రూపాయ విలువ పాతాళానికి దిగజారిందట; ఇది ఆర్థికమంత్రి చెప్పినమాట కాని, రూపాయి జేబులో పేసుకొని బజారుకు పోయేమాత్రం వచ్చిన వారెవరూకూడా చేయరంటే. మార్కెట్లో ఏ వస్తువైనా సామాన్యుడికి అందుబాటులో వున్నదాఁ లేదా, ఎప్పుడు వచ్చి ఎంతకు అమ్ముతున్నారు, ఎంతకు కొంటున్నారు అన్నది ఎవరూ పట్టించుకోవడంలేదు. ఎవరికి వారు, ఎవరి ధోరణిలో వారు, ఎవరి ప్రయోజనాలు వారు చూసుకుంటూ పోతున్నారు. ఎవరి ప్రయోజనాలు ఎవరు చూడాలి? ఎవరు చూడాలి? ఎవరు చూడకపోతే ఎవరు చూస్తారు? ఎవరు చూడకపోతే ఎవరు చూస్తారు? ఎవరు చూడకపోతే ఎవరు చూస్తారు

అశేష దీన జన హృదయ సీమలలో నిరంతరం వెలుగుతున్న దివ్యజ్యోతి

స్వర్గీయ నేదురుమల్లి బాలకృష్ణా రెడ్డి

★

అనాధలు, అస్పృశ్యులు, అభాగ్యుల
అభ్యున్నతికి జీవితం అంకితం
చేసిన త్యాగమూర్తి ఆయన

★

లక్షలాది నిరుపేదల బ్రతుకులలో
ఆశాదీపాలు వెలిగించిన
ధన్యజీవి ఆయన

★

ఆ మహనీయమూర్తి అడుగుజాడలు
మాకు దారి చూపే వెలుగుదివ్వెలు

★

ఆ పుణ్యమూర్తి



ద్వితీయ వర్ధంతి

సందర్భంగా ఇవే మా కర్పూర నీరాజనాలు

★ ఆయన వెలిగించిన జ్యోతులు ★

హరిజనవిద్యార్థి ఉద్ధారకసంఘం
నర్సరీపాఠశాల - వాకాడు
ఎలిమెంటరీస్కూలు (హరిజనకాలనీ) - వాకాడు
ఎలిమెంటరీస్కూలు (గిరిజనకాలనీ) - వాకాడు
ఎలిమెంటరీస్కూలు - విద్యానగర్
అప్పర్ ప్రైమరీ పాఠశాల - వాకాడు

బాలుర హైస్కూలు - వాకాడు
బాలికల హైస్కూలు - వాకాడు
ప్రీ వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్ - వాకాడు
సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల - విద్యానగర్
సంస్కృత కళాశాల - విద్యానగర్

బి. ఇడీ. కళాశాల - విద్యానగర్
మాడల్ హైస్కూలు - విద్యానగర్
కళాశాల అనుబంధహాస్టల్స్ - విద్యానగర్
ఆర్చనేజి - వాకాడు
ఆనాథ వృద్ధశరణాలయం - వాకాడు

కంచి కామాక్షీ పలుకు!
మధుర మీనాక్షీ పలుకు!
అంబా పలుకు! జగదంబా పలుకు!
మంచిరోజులొచ్చాయ్!
మంచిరోజులొచ్చాయ్!
నేలల్లో సారం పెరుగుతుంది
పంటలు నిండుగా పండుతుంది
పంటలకు చూపేవు వెలుగు
రైతులకు భారమ్ము తొలగు



FERTILISERS
STAR BRAND
SHAW WALLACE & Co. Ltd.

పసిపాపలకు పాలు పుష్టి
"పైరులకు పుష్టి
షావాలెస్
నక్షత్రం మార్కు
స్టార్ జింక్"
చిలు పోషక పదార్థము

పొలాల్లోని తుత్తునాగపు లోపము తీరుస్తుంది - మేలైన స్టార్‌జింక్!

పొలాల్లో పచ్చని పంటలు పండుటకు అత్యావశ్యకమైనది తుత్తునాగపు ధాతువు! ఈ ధాతువు లోపించిన పొలాల్లో పంటలు ఏపుగా పెరుగదు.
మరియు అకుపచ్చగా కన్నులకింపునిచ్చే పైరులు పచ్చరంగును కోల్పోయి తెల్లగా నగును. అందువల్ల దిగుబడులు తగ్గిపోతాయ్.
తుత్తునాగ ధాతువు, అధికముగా లభించే స్టార్‌జింక్ వేసిన పొలాల్లో పండే వరి, వేరుశెనగ, మిరప, ప్రత్తి, జొన్నలవంటి అన్ని పైర్లు బాలా పుష్టిగా పెరిగి సమృద్ధిగా లాభాల నిస్తాయ్.
మీ పొలాల కవసరమైనంత తుత్తునాగ ధాతువు నందించే షావాలెస్ వారి నక్షత్రం మార్కు స్టార్‌జింక్ వాడి దిగుబడులను పెంపొందించి అధిక లాభాలు పొందండి.

నమ్మదగిన నక్షత్రం
సిరులొసగే నక్షత్రం
షావాలెస్ నక్షత్రం మార్కు

కానివారికి సరే-అయినవారికికూడా అంతేనా?

తాలూకా అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీల నియామకం జరిగింది. ప్రస్తుతం ఆరు తాలూకాల కమిటీలు వేయబడ్డాయి. రాపూరు, సూళ్ళూరుపేట కాలపరిమితి అయిపోయి, పొడిగింపులో వున్నాయి; అందువల్ల కాబోలు వాటికి కొత్త కమిటీలు నియమించబడలేదు. అట్లనే కావలి కమిటీ కాలపరిమితి 1981 జనవరి వరకువుంది; అందువల్ల ఆ తాలూకా కమిటీ నియామకం ప్రశ్న వుదయించదు.

అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ లన్నవి రైతాంగానికంతటికీ సంబంధించినవి. అందువల్ల వాటి నియామకం పార్టీల, ముఠాల అనే సంకుచిత దృష్టితో కాకుండా, విశాల ప్రాతిపదిక పైన జరగడం న్యాయం, ధర్మం. పాలకవర్గానికి చెందినవారైన్నా దక్కడ కొలబద్దకాకుండా, రైతాంగానికి ఉపయోగించగలరన్న అర్హతతో జరగాల్సిన నియామకాలివి. అట్లా జరిగితేనే ఈ కమిటీలకు సార్థకత, ప్రయోజకత్వం.

కాని ఇప్పుడీ కమిటీల నియామకం పార్టీ పరంగానేకాదు, వర్గపరంగాకూడాజరిగింది. ఈపద్ధతి కొత్తగావచ్చిందేమీకాదు. ఎవరు అధికారంలోవుంటే, వాళ్ళు తమ అభిమానులను ఆశ్రితులను నియమించుకోవడం సాంప్రదాయమైపోయింది. అందువల్ల ఈసారి కమిటీలనియామకం రెవిన్యూ మంత్రి శ్రీ జనార్ధనరెడ్డి ఇష్టానుసారం జరిగివుంటుందనుకుంటాము. జనార్ధనరెడ్డికి కూడా ఈసారి అది ఒక సమస్య అయివుంటుంది. తన వర్గంలోని శాసనసభ్యులందరూ ప్రస్తుతం తనను అనుసరించడం లేదు. అటువంటి తాలూకాల్లో తనకు విశ్వాసపాత్రులుగా వుండేవారికి వాటిని ఇవ్వవలసి వచ్చివుంటుంది.

ఉదాహరణకు కోవూరు తాలూకాల ప్రస్తుతం ఇద్దరు శాసనసభ్యులు - పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, శ్రీ. సుందర రామయ్యగారలు - అసెంబ్లీ ఎన్నికలో వరిపోయారు. అందువల్ల ఆకమిటీ బుచ్చిరెడ్డిపాలెం సమితి అధ్యక్షుడు ప్రచారంలోవున్న సోమంతు [illegible]రెడ్డి, కొటంరెడ్డి వెంకటరామిరెడ్డి సంఘాలకు

మార్కెటింగ్ కమిటీల నియామకం

జరిగివుంటుందని మేమనుకొంటాము. ఉదయగిరిలో మాదాల జానకిరాం యిప్పుడు జనార్ధనరెడ్డికి దూరమైనారు; కాబట్టి సమితి అధ్యక్షుడు అభ్యర్థి అనుకోబడుతున్న నారాయణరెడ్డి సూచనమేరకు ఆతాలూకా కమిటీ నియామకం జరిగివుంటుంది. నెల్లూరు, ఆత్మకూరు కమిటీలు ఆయా శాసనసభ్యుల యిష్టాను సారం జరిగివుంటాయి; సందేహంలేదు. గూడూరు మంత్రిగారి వ్యతిరేకులుకాకా; ఛోక్కాలేదు. వెంకటగిరి శాసనసభ్యుడు పార్టీవరైనా, వ్యతిరేకి, అదాన్ని పిల్లి పుల్లారెడ్డికి లభించినట్లుంది.

కమిటీల నియామకంలో ఎం. ఎల్. సి. లను మంత్రిగారు పరిగణనలోకి తీసుకున్నట్లులేదు. వాళ్ళు ప్రజా ప్రతినిధులు కాదుకాబట్టి, వారికి ఇటువంటి సంస్థల ద్వారా ప్రజాసేవ చేసే అర్హతలేదని జనార్ధనరెడ్డిగారి అభిప్రాయం కాబోలు: శ్రీరామమూర్తి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, జలది కార్యకర్తగా వున్నారు. నడింపల్లె వారు. కావు గుమ్మడి రామమోహనరెడ్డిని కూడా విస్మరించడమనేది విచిత్రమైనది. వక్కిపక్క వరిపోయారు, నెల్లూరు తాలూకా వ్యవసాయమార్కెటింగ్ కమిటీ ప్రస్తుతంలో యున్న అధ్యక్షుడు: కమిటీకూడా అలాగే అమెర ఆ సమయంలలోనే వుంటుంది. ఈసారి తనకు లక్ష్యత దు కావాలనే అభిలాష లేదని గుమ్మడి చెప్పారు. ఏమైనా, కాని అంతమాత్రాన కమిటీపరూ ముందులో అతని సలహా తీసుకోకూడదని వుందా: అతనికి కొందరు రైతులను ఇవ్వకూడదని వుందా? గుమ్మడికి జనార్ధనరెడ్డి తోడే వున్నారు; ఆయనకు దూరంకావాలనే వుద్దేశ్యమేలేదు. మొన్న అతని ఆదేశం మేరకు రామచంద్రారెడ్డిగారు ఢిల్లీకికూడా పోయివచ్చారు. అటువంటి వ్యక్తి ఈ కమిటీనియామకంలోనేకాదు, ఈ సార్టీలకి సంబంధించి ఏ విషయంలోనైనా అతని సలహా తీసుకోవడం వుచితం కాదా: కాని ఆ విధంగా జరగడంలేదు. ఏమి ఆలోచనో, ఏమి జరిపినారో, ఏమి మెప్పరిలమోకాని, జనార్ధనరెడ్డిగారి వైఖరి దూరుస్తుంటే విచిత్రంగా, విచారకరంగా వుంటున్నది. గుమ్మడి తనపట్ల చూపాలు తీసుకోవడంకాదు; జనార్ధనరెడ్డి తన వైఖరి తనకు నష్టదాయకమవుతున్నదా అనేది కూడా గమనించుకోవలసిన దేమని అదేదే లాభం:

నెల్లూరు తాలూకా కమిటీలో జక్కారంగారెడ్డిగారు చిట్టుగానా నియమించబడ్డారు; తక్కిన అందరూ శాసనసభ్యుని

—కొరవ 8వ పేజీలో



ఈ ఫోటో ఎప్పుడు తీశారు? ఎందుకు తీశారు?

పైబొమ్మ చూశారు కదూ! అమె అట్లా అర్ధనగ్నమై ఎందుకు పడుకోనుందో తెలుసా? పోలీసులు ఆమెమీదపడి అమానుష్యంచేస్తే, స్పృహ కోల్పోయి పడిపోయిందట; పోలీసు అమానుష్యానికి గురైనస్త్రీ ఇట్లా వుంటుందని, ఈ పోజులో పడుకొని వుంటుందని మనల్ని నమ్మమంటున్నారు ఫోటోగ్రాఫరు. నమ్మడానికి మనకు అభ్యంతరం లేదుగాని, స్పృహలేనివాళ్ళను, స్పృహ లేనట్లు నటించేవాళ్ళను తేడా ఫోటోలు తెలియచేయవుకదా?

అమె పడుకొనివుంది. రవికె చినిగి వుంది. లోపలి బ్రాసియర్ భద్రంగా వుంది. చీర మోకాళ్ళదాకా ఎగబ్రాకింది; చేతులు ఆటుయిటూ జారిపోయింది కళ్ళు మూసుకుంది. మంచి ఈతాకుచాప పరచి పడుకోబెట్టినట్లుంది.

ఇంతకూ ఎవరీ యువతి? ఏమాకథా కావలి సమీపాన నవజీవన్‌నగర్‌లో 12 తేదీన పోలీసుల అత్యాచారానికి గురై, స్పృహతప్పి పడిపోయిన ఆ పై ఆరేళ్ళ అల్లాడు నిర్మలఅటతెమె. ఎవరో యిద్దరు వ్యక్తులకోసం పోలీసులు ఆ కాలనీమీద దాడిచేయడం, అక్కడి వస్తువుల్ని చిందర వందర చేయడం, అక్కడి చావం ఆల్లకం చేస్తుకోవడానికి చేరిన మాజీ నేరస్తుల్ని తిట్టడం, కొట్టడం. ఈ వైనమంతా పాఠకు లెరిగిందే! అప్పుడు పోలీసులు తన భర్త మీద చెయ్యి వేసుకుంటుంటే, ఈ నిర్మల అడ్డుపోయిందట: ఈమెనుకూడా తిట్టారని, రెండు దెబ్బలు కూడా వేశారన్నారని అన్నారు. ఆ గోరంతను కొండంత చేయడానికి సృష్టించబడిన ఫోటో యిది!

ఈ ఫోటో చూడగానే 'అయ్యో' అనిపిస్తుంది. కాని కాస్త పరిశీలించిచూస్తే నిజం బయట పడుతుంది. పోలీసులు ఆ

నవజీవన్‌నగర్ ఉదంతం

కాలనీకి వెళ్ళింది, ఆ సంఘటన జరిగింది 12 తేదీ మధ్యాహ్నం 2 గంటలప్పుడు. అక్కడున్న వాళ్ళలో కొందరు పారిపోయారని; కొందర్ని పోలీసులు పట్టుకపోయారని మనకు తెలిసిన సమాచారం. మరి 'స్పృహతప్పి పడిపోయిన' నిర్మలను ఫోటో తీయడానికి అక్కడికి అప్పుడు తెలిగా ఫోటోగ్రాఫర్ ఎట్లా వచ్చారు? అమెను వైనంగా చాపమీద పడుకోబెట్టి ఫోటో ఎవరు తీయించారు?

మర్నాడో మూడోరోజో తీయించిన ఫోటో యిది. రవికె చింపివేయించి, చీర లాగేసినట్లు వేషం వేయించి, చాపమీద పడుకోబెట్టి, తీయించిన ఫోటో. ఈనాడు

—కొరవ 10వ పేజీలో

NEW
NOVOPAN®
PARTICLEBOARD

నోవోపాన్ పార్టికల్ బోర్డ్

డిస్ట్రిబ్యూటర్: రెడ్డి & రెడ్డి
నెల్లూరు, ఫోన్స్: 666 & 1100

I S I మార్కుతో ఆధునాతనమైన ఫ్యాక్టరీలో తయారుచేయబడుచున్నది. చెదలుపట్టదు. వాటర్‌ప్రూఫ్-పలు రంగులలో రెండువైపులా మైకా లామినేషన్‌తో కోరినవారికి, సైజులలో లభించును. రెండువైపులా లామినేషన్ వుండిగూడా చౌకైన ... సాదా పార్టికల్ బోర్డ్స్, మామూలు ప్లైవుడ్ కన్నా చాలా చవకకున్నవి. ఇప్పుడు పెద్ద ప్లైవుడ్ విక్రయదారులకు డీలర్స్ వలెను లభించును.

డీలర్స్: ఏ. వెంకట సుబ్బయ్య & సన్స్, [illegible] నెల్లూరు ఫోన్: 2

రంజాన్ శుభాకాంక్షలు

రంజాన్‌కు రంగురంగుల
విమల్
సూటింగ్స్, షర్టింగ్స్, చీరలు, డ్రెస్ మెటీరియల్స్
మీ కొరకే ప్రత్యేకముగా వచ్చియున్నవి
సింహపురిలో ఏకైక ఆథరైజ్డ్
విమల్ షోరూం

VIMAL
A RELIANCE PRODUCT

విమల్ శిల్క్‌హౌస్
కాపువీధి — నెల్లూరు

పదివేల ఎకరాలకు పారుదలనిచ్చే కృష్ణాపట్నం కాల్వ దుస్థితి!

నెల్లూరు జిల్లాలోని కృష్ణాపట్నంకాల్వ దుస్థితిపాలై పోయివుంది. అసలే మిట్ట కాల్వ: దానికితోడు కావలసినంత పూడి పోయింది. పూడితీసినవారేలేరు, అక్కడక్కడ మేటలు పెట్టి, కట్టె కంప అడ్డు పడి, ఆకు అలము అడ్డు కొని పోయి అధ్వాన్న స్థితిలో వుంది. దీనివల్ల పారుదల జరగడమేలేదు.

ఈ కాల్వక్రింద రికార్డు ప్రకారం ఎనిమిదివేల ఎకరాలట. లెక్కకురాకుండా ఇంక ఎన్నివేల ఎకరాలుందో తెలియదు. దాదాపు నెల్లూరునుండి ముత్తుకూరువరకూ వున్న పొలాల పారుదలకు ఈ కాల్వే ఆధారం. అటువంటి కాల్వ, ఆలనాపాలనా లేకుండా అధ్వాన్నమైపోయిందంటే, రైతులు ఎంత అవస్థపడుతుండాలో వూహించుకోవచ్చు తగ్గనీళ్ళు ఈకాల్వకు ఎక్కువ. సర్వేపల్లికాల్వలో చెక్కలు బిగిస్తేగాని పారుదలకావు. అటువంటి కాల్వ నీరు పూర్తిగా తీసుకోలేకపోతే, క్రింది గ్రామాలవారిస్థితి ఎట్లావుండాలో వూహించుకోవచ్చు.

ఈకాల్వ పూడిక ఎప్పుడు తీశారో, ఎంతవరకు తీశారో తెలియదు. కోట్లకు కోట్లు గుటకాయస్వాహాకు గురియైన సి.డి.ఆర్. సమయంలోకూడా ఇంజనీర్ల దృష్టికి ఈ కాల్వ రాలేదు. ఎంత దుర దృష్టం చేసుకున్నదో ఆ కాల్వ! కాల్వ గట్లు తోటదొడ్లుగా వుపయోగపెట్టకోడానికి అనుకూలంగా చెట్లుచేమలు తొలగింప బడ్డాయి. ఆ పథకం క్రింద ఎన్నివేల, లక్షలు ఖర్చయిందో తెలియదు. పశ్చిమ గోకర్ణ్యంలో ఆ కాల్వమీద అక్కడక్కడ వంతెనలు వస్తున్నాయి. చాల సంతోషం. కాని ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఆ కాల్వమీద జరుగుతున్నా, అసలు విషయం విస్మరింపబడడం విచారకరం.

సీజను ప్రారంభమైంది. ఈ సంవత్సరం మరమ్మత్తు కుదరదు. వచ్చే సంవత్సరమైనా చేపట్టగలిగేట్లు, ఆ కాల్వ మరమ్మత్తుకు ఎస్టిమేట్లు, కేటాయింపులు పూర్తిచేసి పుణ్యం కట్టుకోవలసిందిగా పి. డబ్ల్యు. డి. వారిని కోరుతున్నాము, కాదు విజ్ఞప్తి చేస్తున్నాము.

సర్వేపల్లి హైస్కూలు కోర్కె ఇన్నాళ్ళకు తీరబోతూంది!

నెల్లూరు తాలూకా సర్వేపల్లిలో ఒక హైస్కూలు స్థాపించాలని గ్రామస్థులు సంవత్సరాల తరబడి అడుగుతున్నారు. ఐదువేలమంది జనాభావున్న ఇంత పెద్ద గ్రామంలో హైస్కూలు లేకపోవడం ఒక కొరతే। అయితే, ఇటువంటి కార్యక్రమాలు అవసరాన్ని బట్టి కాకుండా, పలుకుబడినిబట్టి, పెద్దవాళ్ళ ప్రాపకాన్ని బట్టి జరగడం రివాజుకదా। అందువల్లనే ఈ గ్రామంలో హైస్కూలు అన్నది ఒక తీరని కోర్కెగా మిగిలిపోయింది.

ఇన్నాళ్ళకు, ఇక ప్రభుత్వంమీద ఆధారపడితాభంలేదనుకున్నారేమో, గ్రామస్థులే పూనుకున్నారు. నెల్లూరు 'సత్తగిరిలాడ్జి' యజమాని సర్వేపల్లి వాసి శ్రీ కురువాడ సత్యనారాయణ 20 వేలు విరాళమిస్తానన్నాడట, గ్రామంలో ఇంకొక పదిహేను వేలు దండారు. కసుపూరు సుబ్బరామరెడ్డి, చిట్టమూరు సుందరరామరెడ్డి, చిల్లకూరు మస్తానరెడ్డి, కనుపూరు రామాంజనేయులురెడ్డి, బుడంగుంట రామిరెడ్డి-ఈ ఐదుగురు రైతులూ కలసి ఐదెకరాలస్థలమిచ్చారట. ఇక జి. వ. అధికారుల అనుమతి ఇవ్వడమే ఆలస్యం- స్కూలు ప్రారంభమవుతుం దని శ్రీ ఎస్. సుబ్బారావు వ్రాస్తున్నారు.

ఎవరో వచ్చి, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా, తమకుతామే ప్రయత్నించి, స్కూలు సాధించుకున్న సర్వేపల్లిగ్రామ స్థులకృషి ప్రశంసార్హం.

విద్యాశాఖ కళ్ళు మూసుకోనుందా?

మా కావలి విలేఖరి శ్రీ కేసరి సుందర రామశర్మ కుమార్తె కుమారి వేదవతి ప్రయివేటుగా చదివి ఇంటర్మీడియెట్ పరీక్షకు కూచోవాలని, అటెండెన్స్ మినహాయింపు కోరుతూ ఇంటర్మీడియెట్ బోర్డుకు దరఖాస్తు పెట్టుకొంది. బోర్డువారు ఆ దరఖాస్తును అనుమతిస్తూ, మే 18 తేది లోగా పరీక్షఫీజు కట్టాలంటూ ఉత్తర్వులిచ్చారు. ఆ ఉత్తర్వువేసింది- మే 30 తేది. అంటే పరీక్షఫీజు గడువుతెల్పుతూ, గడువుదాటిన పన్నెండు రోజులకు ఉత్తర్వు చేరవన్న మాట! అది శర్మగారికి చేరేసరికి మరొక వారంరోజులు పట్టింది. ఇక ఫీజు కట్టే దేంది? పరీక్షకు కూర్చునేదేంది?

ఎంత గుడ్డి దర్బారుగావుందో చూడండి మన విద్యాశాఖ.

రూల్సు వలయంలో కావలి గ్రంథాలయం!

కావలి గ్రంథాలయం రూల్సు వలయంలో చిక్కుకున్నదట- ఒక పాఠకుడు రాస్తున్నాడు. ఈ భూప్రపంచకంలో ఎక్కడా లేనన్ని రూల్సు ఈ లైబ్రరీలో పెట్టి, పాఠకుల్ని విసిగిస్తున్నారట. దిన పత్రికలు తప్ప, వారం పక్ష మాసపత్రికలు పగైరాలు కంటికి కనబడడంలేదట; బయటపెడ్తే పోతాయని భద్రంగా బీరువాల్లో పెట్టి తాళాలు బిగిస్తున్నారట. పత్రిక కావల్సినవారు రిజిస్టర్ లో తనపేరు, పత్రికపేరు, తేదిగిడిరాసి, చేవ్రాలు చేస్తే (ఇంకా నయం పాస్‌పోర్టు సైజు ఫోటో, గెజిటెడాఫీసరు అటెస్టేషను కావాలన లేదు!), అప్పుడు బయట కొస్తుందట ఆ పత్రిక. పత్రికలు పోకుండా వుండాలంటే ఇంత తతంగం చెయ్యాల్నా, ఒకరికి ముగ్గురు ఉద్యోగులున్నారే, వాళ్ళు కావలా కాయలేరా అని అడుగుతున్నాడా పాఠకుడు.

ఇంకొక కొత్తరూలట. డిపాజిట్టుచెల్లించి పుస్తకాలు యింటికి తీసుకెళ్ళేవాళ్ళకు కొత్తగా ఒక రిజిస్టరుపెట్టి, ఊరూపేరూ వగైరా వివరాలు తీసుకొంటున్నారట ఇక లైబ్రరీకి టెక్కెట్టెందుకు? పదిపదిహేను రోజులక్రితం కొత్తఉద్యోగులు నియమింపబడ్డారట; అప్పట్నుంచి ఈ కొత్త నిబంధనలు అవలోకించిన్ని పాఠకులను యిబ్బందిపెడుతున్నారట. గ్రంథాలయంలో ప్యానులున్నా తిరగడట, గడియారంవున్నా పనిచేయదట.

లైబ్రరీలో పత్రికలు చదువుకోడానికా, బీరువాల్లో నిద్రపోవడానికా? ముందు పాఠకుల సౌకర్యం గమనించండి.

జిల్లావార్తలు

★ సర్వేపల్లికు హైస్కూలు

★ విద్యాశాఖపై కావలి ఫిర్యాదు

★ కావలి లైబ్రరీ

★ రోటరీ, లయన్స్ కార్యవర్గాలు

అల్లూరు లయన్స్

అల్లూరు లయన్స్‌క్లబ్‌కుకూడా కొత్త కార్యవర్గం ఏర్పాటైంది. అధ్యక్షుడుగా శ్రీ వి. సుబ్బారావు, కార్యదర్శిగా శ్రీ దొడ్ల వెంకటేశ్వరరెడ్డి, కోశాధికారిగా శ్రీ కె. హనుమంతప్రసాద్ ఎన్నికయ్యారు. మొన్న 20 తేది వీరందరూ ప్రమాణ స్వీకారం జరిపారు. అలాగే వివేకానంద అప్పర్ ప్రైమరీస్కూలులో ఒకహ్యాండ్ పంప్ ఏర్పాటుచేశారు. 600 రూపాయలు ఖర్చయిన ఈపంపు, స్కూలుపిల్లలకు నీటికరువు తీరుస్తుంది.

పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్

సదుపాయాలు పన్నులేని అత్యధిక వడ్డీ

ఇంకా 11,000 కి పైగా నగదు బహుమతులు

మొదటి బహుమతి రు 1,00,000

దేశంలో పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్ అతిపెద్దది. పురాతనమైనది.
సుమారు 4 కోట్ల 26 లక్షల మంది దీనిపై విశ్వాసం కలిగియున్నారు.
రు. 1,686 కోట్లకు పైబడి డిపాజిట్లు ఉన్నాయి.
కనీస బ్యాలన్సు రు. 200/- ఆరునెలలపాటు ఉంచినట్లయితే.
సంవత్సరానికి రెండుసార్లు జరిగే డ్రాలో మీరు బహుమతికూడా గెలుచుకోవచ్చు.

ప్రత్యేక ఆకర్షణలు

★ కేవలం రు. 5 తో అకౌంట్ ప్రారంభించవచ్చు.
★ 5.5 శాతం పూర్తిగా పన్ను విధించని వడ్డీ.
★ 1,20,000 పోస్టాఫీసులతోపాటు అనేక సంచార పోస్టాఫీసులు మీకు సేవచేస్తున్నాయి. ఒక పోస్టాఫీసు నుంచి మరో పోస్టాఫీసుకు అకౌంట్ మార్చుకోవచ్చు
★ మీ గ్రామంలోని పోస్టాఫీసులో జమచేసి పట్టణంలోని సబ్ లేదా హెడ్ పోస్టాఫీసులోను లేదా ఇటునుంచి అటుగానీ సొమ్ము తీసుకోవచ్చు.
★ ఇష్టానుసారం సులభంగా డబ్బు తీసుకోవచ్చు.
★ దాదాపు 28,000 పోస్టాఫీసులలో చెక్ సదుపాయం కలదు. ఇతర ప్రాంతాలనుండి వచ్చే పో. సే. బ్యాం. చెక్కులపై సేకరణ ఛార్జీలు తీసుకోరు.
★ ఐడెంటిటీ కార్డులద్వారా గుర్తింపు సులభం.
★ హామీగా అకౌంట్ తెరువ పెట్టవచ్చు.
★ ఎంతమంది వారసులయినా పేర్కొనే సదుపాయం.

ఈ రోజే ఏ పోస్టాఫీసులోనయినా మీ అకౌంట్ ప్రారంభించండి.

నేషనల్ సేవింగ్స్ ఆర్గనైజేషన్
పోస్ట్ బాక్స్ 96 నాగపూర్ - 440001

Davp 80/106



ఇటీవల మరణించిన సినిమా నటుడు అమర్‌నాథ్ కుటుంబ సహాయార్థం హైదరాబాద్ ఫిల్మ్ కల్చరల్ సర్కిల్ నిధి వసూలుచేసిచ్చింది. ఈ చిత్రంలో- చెక్ తీసుకుంటున్న అమర్‌నాథ్ సతీమణి, నాటి ప్రధాన అతిథి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. మాధవరెడ్డి, కేంద్ర సమాచారమంత్రిణి రామ్‌దులారీసిన్హా, సంస్థ అధ్యక్షుడు టి. సుబ్బరామరెడ్డి.

విద్యానగర్ రోటరీక్లబ్

గూడూరుతాలూకా విద్యానగర్ రోటరీ క్లబ్‌కు కొత్తకార్యవర్గం ఏర్పాటైంది. అధ్యక్షుడుగా శ్రీ డి. బాలకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ డి. రామచంద్రారెడ్డి, కార్యదర్శిగా శ్రీ పి. మోహన్‌కుమార్, సహాయకార్యదర్శిగా శ్రీ ఎ. కృష్ణారెడ్డి, కోశాధికారిగా శ్రీ కె. రామకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. ★

నెల్లూరు రాజకీయాలు
విలేఖరుడు

ఏటికి నీళ్లు

ఈ సంవత్సరం ఏటికంతే ఏరొళ్ళే ముందువచ్చింది. తొలి ఏకాదశి 23 తేదీ అయితే ఏరు 28 రాత్రి వచ్చింది. 29 తేది 900 క్యూసెక్కులున్న ప్రవాహం, 31 తేదీకి 150 కి తగ్గిపోయింది. రిజర్వాయర్ల నీటిమట్టం ఏమీ పెరగలేదు. దీనుకు వచ్చుగావుంది, మళ్ళీ ఏరు రావచ్చునని పిస్తుంది. అప్పటికైనా పుష్కలంగా నీరు వస్తే మొదగొలాకు నారుమళ్లకు అదను మించిపోలేదు.

జూన్, జులై నెలల్లో అన్ని తాలూకాల్లో సుమారుగా వర్షం పడింది. ఉదయగిరి తాలూకాలో మేలో 4 పదున్లు పడితే, జూన్ జులై కలసి ఒకటిన్నర పదును పడిసింది కోవూరులో ఈ మూడునెలల్లో రెండు పదున్లకంటే తక్కువే. మెట్ట, డెల్టా ప్రాంతాల్లో పంటలకు నష్టంలేదు. పరిస్థితి నిరాశాజనకంగాగాని, ఆందోళన కరంగాకానిలేదు.

పెంచలయ్యకు పదవి

పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. పెంచలయ్యను పొగాకు బోర్డు సభ్యుడుగా నియమించారు. శ్రీ పులి వెంకటరెడ్డి మంత్రి అయిన తర్వాత ఏర్పడిన ఖాళీఇది. పొగాకు రైతాంగానికి మేలుచేయగలిగిన పదవి.

పెంచలయ్య ఉత్సాహి, సమర్థుడు. పదవి చిన్నదైనా, రాణించగలడని ఆశిస్తాము.

అధికారవర్గం

వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు అసిస్టెంటురీజనల్ ఆఫీసరుగా వుండిన శ్రీ బి. రంగయ్య సీనియర్ ఆఫీసరుగా హైదరాబాదు కేంద్ర కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శ్రీ కె. మల్లవరాజు నియమింపబడినారు.

రంగయ్య అధికారిగా సమర్థుడు, వ్యక్తిగా సహృదయుడు, మిత్రుడుగా విశ్వాసపాత్రుడు.

o o o

వ్యవసాయశాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ పి. వేణుగోపాలరెడ్డి బాపట్లకు బదిలీ అయ్యారు. వరిపొలాలనుండి జీడిమామిడి తోటలకు పోయాడన్నమాట. వారి బదులు ఒంగోలునుండి శ్రీ ఎ. రాజేంద్రప్రసాద్ నియమింపబడినారు.

వ్యవసాయంలోని సాధక బాధకాలు, రైతు కష్టసుఖాలు తెలిసిన వాస్తవికదృష్టి గలిగిన మంచి అధికారి శ్రీ వేణుగోపాలరెడ్డి.

o o o

కొత్త కలెక్టరు శ్రీ మునిరత్నం రాగానే చాలామంది తాసిల్దార్లను కదలదీశారు.

—కొరవ 8 వ పేజీలో

జనార్దనరెడ్డి మంత్రిగా కొనసాగుతాడా? జిల్లాకు రెండవ మంత్రిత్వం వుంటుందా?

నాయకత్వం మారబోతున్నదనే సరికి, జనార్దనరెడ్డి సంగతి ఏమిటి అనేది జిల్లాలో ముమ్మరమైన చర్చనీయాంశమైంది. అది సహజమే.

నాయకత్వం మారితే జనార్దనరెడ్డి మంత్రిగా కొనసాగడేమోనని అనుమానించ డానికి ఆస్కారముంది. జనార్దనరెడ్డి ఇప్పటికీ చెన్నారెడ్డి నాయకత్వంలోనే వున్నారు; అప్పుడప్పుడు అటుఇటుగావున్నా, మొత్తం మీద విశ్వాసపాత్రుడుగానే వుంటున్నారు. ఆయనకు తనతర్వాతతనంతటిహోదానిచ్చిన చెన్నారెడ్డి. ఏనాడూ ఏ రెవిన్యూ మంత్రీ చెలాయించని సర్వాధికారాన్ని జనార్దనరెడ్డి అనుభవించారు. ఆ ప్రత్యేక స్థానానికి చెన్నారెడ్డి ఇచ్చిన అవకాశం ఒక కారణమైతే, జనార్దనరెడ్డి చొరవ ప్రతిభ మరొక కారణం. జనార్దనరెడ్డి ఈ ప్రత్యేకస్థానం తోటి మంత్రులలో అసూయను కల్గించింది, ద్వేషాన్ని రగుల్కొల్పింది. అందువల్ల అసమ్మతీయుల వ్యతిరేకత ఒక్క చెన్నారెడ్డి మీదనే కాకుండా, జనార్దనరెడ్డిమీద కూడా వుంటుంది. ఆ కారణంగా కొత్త మంత్రివర్గంలో జనార్దనరెడ్డికి స్థానం వుండకపోవచ్చునని అనుకోవడం జరుగుతున్నది.

1978 ఎన్నికలతర్వాత నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి తప్ప, జిల్లాలో నిలిచిన తొమ్మిదిమంది ఎం. ఎల్. ఏ లు జనార్దనరెడ్డితోనే వుండినారు; ఆయన మంత్రిత్వానికే బలాన్నిచ్చారు. కళ్ళు మూసుకొని ఆయన్ని అనుసరించారు. ఈనాడు అతొమ్మిదిమందీ ఆయనతోలేరు. కపీఠం నగరుండి ఆ సమ్మతీయులంతోనరో, ఆయనకు దూరమైనారు. ఏదృష్టితో చూచినా జనార్దనరెడ్డి అనుకూలురైన ఎం ఎల్ ఏ లు తరుమందే కనపడరు. కొత్తనాయకులొస్తే వీరిలో ఎందరు మారతారో చెప్పలేము. జనార్దనరెడ్డి

> జిల్లా రాజకీయాలు
> పరిశీలన

మంత్రిగా కొనసాగకపోవచ్చునని అనుమానించడానికి ఇదొక కారణం.

ఇతరజిల్లాల కాసనసభ్యుల్లోకూడా జనార్దనరెడ్డిని అనుసరిస్తుండినవారు, ఆయన ప్రోత్సాహాన్ని పొందుతుండినవారిలో చాలామంది, అసమ్మతి గుడారంలోకి పోయారు. జనార్దనరెడ్డి మంత్రిత్వంపట్ల సందేహం కలగడానికి ఇదొక కారణంగా చూపబడుతున్నది.

ఇవన్నీ నిజమేకావచ్చు. కాని జనార్దనరెడ్డి మంత్రి అయ్యేటప్పుడు ఇవన్నీ ఏమీ లేవు; జనార్దనరెడ్డిగానే ఆయన మంత్రి అయ్యారు, జనార్దనరెడ్డిగానే ప్రాభవాని కొచ్చారు. జిల్లా శాసనసభ్యులందరూ ఆయన వెనుక వున్నది నిజమే, ఈనాడు ఆ పరిస్థితిలేనిమాటా నిజమే. ఆయన మంత్రిత్వానికి మొదట అందరూ మద్దతు ఇచ్చింది నిజమే అయినా, వారి మద్దతువల్లనే ఆయన మంత్రికాలేదు. వీటన్నిటికిమించిన బలమైన మద్దతు ఆయనకు పైన వుండింది. అది ఈనాడూ వుంటుంది. మామూలు మంత్రిగా కొనసాగడానికి అది చాలు. కాబట్టి ఆయన మంత్రిత్వాన్ని గురించి సంశయించాల్సిన అవకాశం లేదని పిస్తుంది. ఒకసారి మంత్రి అయితే ఏ నాయకుడైనా మెప్పించ గలిగిన చాతుర్యం, ప్రతికూల పరిస్థితులను అనుకూలంగా మార్చుకో గలిగిన నైపుణ్యం ఆయనలో వున్నాయి.

జనార్దనరెడ్డిని గూర్చి ఇది మా వూహ, విశ్వాసం. పరిస్థితులు తల్లక్రిందులై, విద్దూరంగా పరిణమిస్తే అది వేరే విషయం.

o o o

ఈసారికూడా నెల్లూరుకు ఒకటే మంత్రిత్వమా? రెండవది వుండదా? జనార్దనరెడ్డి కానప్పుడు ఎవరు?

ఇవికూడా చర్చనీయాంశాలుగానే వున్నాయి. వీటిని గూర్చి యిప్పుడే వూహించడం కష్టం.

జనార్దనరెడ్డి మంత్రిగా కొనసాగడనే నిర్ణయానికి మేము రాలేకున్నాము. ఆయన మంత్రిగా కొనసాగుతాడనుకుంటే, రెండవ మంత్రిత్వం రావచ్చునని పరిశీలకులు వూహిస్తున్నారు. ఆరెండవ మంత్రిగా ఎవరువుండవచ్చునంటే అలనాటి అసమ్మతి పక్షంవాదుగావుండాలి, రెడ్డేతరుడు కావాలి

—కొరవ 8 వ పేజీలో

శుభాకాంక్షలు

సింగరేణి కాలరీస్ హాస్పిటల్ డాక్టరుగా 17 సంవత్సరములు అనుభవంతో 23-7-80 తేది నెల్లూరులో సాయిబాబా మందిరం ప్రక్కన,

మారుతీ క్లినిక్

ప్రారంభించిన శుభసందర్భంలో

డా॥ వి. అంజనమ్మ M.B.B.S.D.G.O.

గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుచున్నాము.

మిత్రబృందము



మీ బాలల ఉజ్వల భవిష్యత్తుకు విద్య, విజ్ఞానం, క్రమశిక్షణలు అవసరం అందుకే చేర్చండి.

"విద్యానికేతన్" లో

చక్కని బోధనకు

- ★ కేరళ శిక్షణ పొందిన టీచర్లు.
- ★ ఆంగ్లో ఇండియన్ టీచర్లు.
- ★ తెలుగు, హిందీ శిక్షణ పొందిన టీచర్లు కలరు.
- ★ ఆటలలో ప్రత్యేక శిక్షణ.
- ★ L K G. నుండి V క్లాసు వరకు క్లాసులు.
- ★ రాకపోకలకు రిక్షా వసతి.
- ★ నాణ్యతలేరియన్ హాస్టలు సౌకర్యం.
- ★ కేరళ టీచర్ల ప్రత్యేక ట్యూషనులతో నడుస్తుంది "విద్యానికేతన్"

అర్జీలకు ఆఖరు రోజు 14—8—1980

— వివరాలకు —

కె. హరినారాయణరెడ్డి, కరెస్పాండెంట్,

విద్యానికేతన్, ఇంగ్లీషు మీడియం స్కూలు,

పోస్టల్ కాలని, ఎ. కె. నగర్, నెల్లూరు-4.

గమనిక :— హాస్టలులో పనిచేయుటకు ఆయాలు కావలెను. నేరుగా వచ్చి మాట్లాడు కొనండి.

ఉషా వారి పారో ఇంజన్లు అన్ని ప్రభుత్వ స్కీముల లోను, బ్యాంకులలోను ఆమోదించబడినవి.

పేరులోనున్న ఏ యితర I S I బ్రాండు ఇంజన్ల కన్నా పారో లో బహు తక్కువ ఆయిల్ ఖర్చు.

రైతుకు పొదుపు, మన్నికకు పేరు పారో



మావద్ద ఉషాను పంపులు, మోటార్లు వగైరా సరసమైన ధరలకు లభించును.

సర్వీసు సదుపాయము మా ప్రత్యేకత

★

—: వివరములకు :—

సుమతి సేల్సు కార్పొరేషన్

మాధవ సినిమా ఎదుట

నెల్లూరు - 524 001 (ఫోన్ : 251 పి. పి.)

విజయనగర ఇంజనీరింగ్ కాలేజి

బళ్ళారి

"విజయనగర ఇంజనీరింగు కాలేజి, బళ్ళారి" పై కాలేజిలో ఇంకను సీటు కలవు. అప్లికేషన్లు చేరవలసిన తే 18—8—1980 దీకి పొడిగించ బడింది.

నెల్లూరు టౌన్ క్రికెట్ అసోసియేషన్

నెల్లూరు టౌన్ క్రికెట్ అసోసియేషన్ వారు 1980 - 81 సంవత్సరమునకు క్రికెట్ లీగ్ టోర్నమెంట్లు జరుప నిర్ణయించినారు. కాన నెల్లూరు టౌన్ లోని క్రికెట్ క్లబ్బులు మాత్రం తమ ఎంట్రీలను ఎమ్. వినోద్‌కుమార్, సెక్రెటరీ, నెల్లూరు వద్ద 10-8-80 లోగా స్వయంగా తమ ఎంట్రీలను రిజిష్టరు చేయించుకొన వలెను.

శ్రీ చెన్నకేశవస్వామి వగైరా దేవస్థానములు,
అల్లూరు గ్రామము, కోవూరు తాలూకా,
నెల్లూరు జిల్లా

భూముల అమ్మకపు నోటీసు

సదరు దేవస్థానమునకు సంబంధించి అల్లూరు అగ్రహారము గ్రామ సమీప ములోగల ఎ 52.91 సెం. మాగాణి భూములను తే 21-3-80 దిన రూపాయలు 38,200/-కు హెచ్చు పాటగా బహిరంగవేలములో అమ్మకముచేసియున్నాము. యింతకు మించి హెచ్చు మొత్తమును చెల్లించగోరువారు ఆ మొత్తమును ఈ నోటీసు ప్రచురించిన పది దినముల లోగా దేవస్థానము పేరుతో డ్రాఫ్టుద్వారా చెల్లించిన యెడల సదరు భూములను మరలా సదరు మొత్తము నుండి వేలము పాట పెట్టబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.

బి. వి. రమణయ్య,
మేనేజరు.

ప్రకటన

నా భర్త అయిన నప్పులూరి మల్లికార్జున రావుగారి తాలూకు కులు టిమునకు నెల్లూరు జిల్లా కోవూరుతాలూకా బొడ్డువారి పాలెం గ్రామములో ఈ 10-50 ఎ భూమి వున్నది. సదరు కులు టిస్థిలో మా కుమారుడు శ్రీనివాసులుకు సగ భాగమున్నూ నా భర్తకు సగ భాగమున్నూ ఉన్నది. నా భర్త నన్ను నా కుమారుని వదిలిపెట్టి దురలవాట్లకు లోనై తిరుగుచున్నారు. నా పుట్టింటివారు నాకు గాను నా భర్త చేతికిచ్చివున్న రూ. 25,000/-లున్నూ, వడ్డీన్నీ, నా సొమ్మున్నూ గతే భరనము, జరుగబోవు కాలమునకు భరణము వగైరా మొత్తములు నా భర్త నాకు చెల్లించవలసివున్నారు. ఇవి నా కుమారునికి, నాకు చెందవలయును. దా నేయవలెననే దురుద్దేశ్యముతో నా భర్త అన్యాయం చేయుచలెనని, కులుంబాస్థిని వరాదీనములు చేయవలెనని ప్రయత్నములు చేస్తూ వున్నారు మేము నోటీసు కూడా యిచ్చివున్నాము. నా భర్తతోయు అప్పులు ఇచ్చి వరాదీనములు కాపీ నన్ను నా మైనరు కుమారుని బద్ధకించవని యిందువల్ల తెలియచేయడమైనది.

ఇట్లు,
నప్పులూరి వెంకటసుబ్బమ్మ.

కొత్త నాయకుడు

(మొదటి పేజీ కొరవ)

ప్రకటనచేయాలని కోరారు. పార్లమెంటరీ బోర్డుసభ్యుడు పి. వి. శర్మ దీని చూచారు... ఏపరిస్థితీ అనుకూలంగాలేదు. అసమ్మతి మంత్రులు తిరుగా అధికార వర్గంలో కలవడం అటుంచి కొత్తగా మైనర్ ఇరిగేషన్‌మంత్రి శ్రీ శ్రీరాముల నాయుడు తన అనుయాయులైన శాసనసభ్యులతోటి అసమ్మతీయులలో చేరిపోయారు. రోజు రోజుకు బలందిగజారిపోతున్నది. ఇందిరా గాంధీనుండి ఎటువంటి ప్రకటన, వివరణ రాలేదు. పైగా పార్టీ కార్యదర్శిత్రయం ప్రకటన కాస్త వివరించినట్లుంది. ఈ పరిస్థితుల్లో భీష్మనారాయణ్‌సింగ్‌చేత బలం లేదని చెప్పించుకొని వెళ్ళినచేటదులు, గౌరవంగా ఢిల్లీలోనే తప్పుకొని రావడం మర్యాదనుకొని పోయివుంటారు. చెన్నారెడ్డిగారి ఢిల్లీపోకనుగూర్చి ఈవిధంగా అనుకోవచ్చునేమోననిపిస్తుంది.

ఏంతవరకు నిజమోకాని, అధికార వర్గానికిచెందిన ముగ్గురు మంత్రులు మొన్న ఢిల్లీకి పోతుండిన పి. వి. శర్మకు ఒక కవరు అందజేశారట. తాము ఏ వర్గానికి చెందినవారం కామని, నేరుగా ఇందిరాగాంధీ అధీనులమని వారు ఆ లేఖలో స్పష్టం చేశారట. అసమ్మతీయుల భోగట్టా ఇది. అందరూ అమ్మమాటశిరసావహిస్తాం అంటున్నారు. పేచీయేలేదు.

చెన్నారెడ్డిగారి నిష్క్రమణ ఖాయమనుకుంటే, మిగిలిన ప్రశ్న- కొండంత ప్రశ్న- కొత్తగా కాబోయే నాయకుడెవరన్నదే. ఎన్నిక గిన్నిక వుండదు. ఇందిరాగాంధీ ఎవరి పేరు చెబితే వారే నాయకుడు. ఆ అదృష్టవంతుడెవరు అంటే ఈ క్షణంవరకు ఎవ్వరూ చెప్పలేకున్నారు. చెన్నారెడ్డిసమస్య పరిష్కారమైనతర్వాత కాని, కొత్తనాయకుడెవరన్నదిచూచాయగానైనా తెలియదు.

కొత్తనాయకుడు దిగుమతి చేయబడు తాడా? ఇక్కడవుండేవారినుండే నిర్ణయింపబడతాడా? ముందు ఈ ప్రశ్నలకు సమాధానం దొరకాలి.

దిగుమతి అయ్యేట్లుంటే ముగ్గురు కేంద్రమంత్రులు ఆరాటపడుతున్నట్లున్నారు. అర్ధాంతరంగా, అవమానంగా దిగిపోవలసివచ్చిన పి. వి. నరసింహారావుకు వట్టి ముఖ్యమంత్రి కావాలనే అభిలాష వున్నదంటారు. ప్రధాని ఆయన్ను కేంద్రంలో వదలుకోగలిగినప్పుడే ఆయన అభ్యర్థిత్వం వుదయిస్తుంది. అదీ కాక ఇం. కాం. చేతిలోవున్న రెండు దక్షిణ రాష్ట్రాల్లో ఇప్పుడుకర్నాటకబ్రాహ్మణుడి చేతిలో వుంది. ఆంధ్రనుకూడా వారికే ఇస్తారా అనే మీమాంస ఒకటివుంది. శివశంకర్ పేరు ప్రముఖంగా వినబడుతుంది. వెనకబడిన కులానికి చెందడం ఆయన అదనపు అర్హత. ఆయనకు జంటనగరాలు తప్ప, రాష్ట్రం ముక్కు- ముఖం తెలియదు. రాజకీయవాదులు కాని, రాజకీయాలు కాని పరిచయంలేదు. అందువల్ల ఆయనే ముందుకు రావడంలేదని విషయజ్ఞులంటారు. అమ్మ బొమ్మంటే తప్పేమేముంది? అంజయ్యగారు చాల ఆరాటపడుతున్నట్లుంది. చెన్నారెడ్డి వ్యతిరేకోద్యమంలో ఆయనా ఒక ప్రధానపాత్రధారుడే. ఈయనమాత్రం రాష్ట్రి ప్రజలకు ఏమితెలుసు? తగుదునమ్మా అంటూ రావడానికి ఎట్లా సాహసిస్తాడు?

మరచాము: నాల్గోకేంద్రమంత్రి వెంగళరావు కేటి వెంకటసుబ్బయ్య పేరుకూడా వినపడక పోవటంలేదు. అటనే పార్లమెంటు సభ్యుడు ఏఐయాళ్నస్కర రెడ్డిగారు కూడా

ఇక్కడికొస్తే -అభ్యర్థులసంఖ్య ఎంతో లెక్కపెట్టలేము. పి. పి అనుయాయులైన మంత్రులు నాలుగు చక్కరిస్తున్నారట. మదనమోహన్, వెంకటస్వామి, సరోజినీ పుల్లారెడ్డి, బాగారెడ్డి, ఆంధ్ర ప్రాంతంలో నాదెండ్ల భాస్కరరావు వగైరా వగైరాలంతాకూడా కలలు కంటున్నట్లుంది. శక్తి, సమర్థత, చురుకుదనం, ఓర్పు నేర్పు అన్నీ కలిగిన జనార్దనరెడ్డి పేరుమాత్రం ప్రచారంలో లేదు. ఆయన గంభీరంగా, మౌనంగా, రంగానికి దూరంగా వుంటున్నాడు. అందులో విశేషమేమైనావుందేమో తెలియదు.

నాయకత్వానికి చెన్నారెడ్డితో పోటీచేసి ఓడిపోయి, ఆయన మంత్రివర్గసభ్యుడుగా ఎంతో విగ్రహంతో వుండి, ఇప్పుడు అసమ్మతివర్గానికి విజయవంతంగా నాయకత్వం వహించిన రాజారాంగారున్నారు. ఆయనకు యీసారి కాకపోయినా పైగా అవకాశముందవచ్చునని వూహిస్తున్నారు. ఆయన వెనుకబడిన తరగతికి చెందినవారు. సోష

కడపటివార్త

నేడే పరిష్కారం

కేంద్రపార్లమెంటరీబోర్డు ఈరోజు (1 తేది) సాయంత్రం సమావేశమై నాయకత్వం విషయంలో తుదిపరిష్కారం చేస్తుందని తెలుస్తున్నది.

కొత్తనాయకుడి నిర్ణయం తన సూచన మేరకు జరగాలని చెన్నారెడ్డి గారు పట్టుపట్టారని, అది అగ్రనాయకులకు సమ్మతం కాలేదని, ఆ పేచీ తోనే పరిష్కారం వాయిదా పడిందని తెలుస్తున్నది.

లిస్టనిపించుకున్నవాడు, నాయకత్వానికి ఒకసారి పోటీచేసినవాడు, అనుభవమున్నవాడు. అదృష్టముంటే అర్హతలకు కొరత లేదు.

నాయకుడన్నపుడు ముందు కొన్ని ప్రశ్నలు ఆలోచనకొస్తాయి. నాయకత్వం అగ్రవర్గాలవారికా, హరిజన వెనుకబడిన వర్గాలవారికా? తెలంగాణీయునికా, ఆంధ్రప్రాంతీయునికా? ఢిల్లీ వారికా, హైదరాబాదువారికా? అసమ్మతి వర్గానికా, అధికారవర్గీయునికా? యివన్నీ ప్రశ్నలే. ఒక్కోసారి సంభ్రమాశ్చర్యాలుగొలిపేవిధంగా, నామకరణం వుంటుంది. గతంలో ఒకసారి వూహాతీతంగా జరిగెంది కూడా. ఇప్పుడుమాత్రం జరగదని ఎట్లా అనుకోగలం?

చెన్నారెడ్డిగారు మధ్యలో నిష్క్రమించవలసి రావడం చిన్నగా దురదృష్టం. అటువంటి నాయకుడు మరొకరేరీ? ★

జిల్లా రాజకీయాలు

(7 వ పేజి కొరవ)

అని పరిశీలకుల అభిప్రాయం. మంత్రిత్వాలను కోరేవారు ఆరడజన్‌మందైనా వుంటారు. ఈఅర్డరు 1978 లోనే మంత్రిత్వాలకు ప్రయత్నించారు. ఎవరికివారు సిఫారసులు చేయించుకున్నారు. ఇప్పుడు మాత్రం పీళ్ళు ప్రయత్నించకుండా వుంటారా?

మంత్రిత్వకోర్కెలున్న ఆరుగురిలో నలుగురిని అసమ్మతివర్గీయులుగా పేర్కొనవచ్చు. అందులో ముగ్గురు ముఖ్యులు. అధికారవర్గంవారిద్దరున్నారు ముఖ్యులు ముగ్గురిలో ఒకరు నిత్య అసమ్మతివాది,

ఇంకొకరు మంత్రిత్వంకోసం పి. వి. గొంతుమీద కూర్చున్నవ్యక్తి; మూడవవారు జనార్దనరెడ్డివర్గంలో చేరికప్రకారం చుట్టినవారు. నాయకుడెవరవేదానిమీద జనార్దనరెడ్డి మంత్రిత్వంమీద జిల్లాకు రెండవ మంత్రిత్వ అవకాశంమీద, వీరిలో ఎవరు మంత్రిఅనేది ఆధారపడివుంటుంది. జనార్దనరెడ్డి మంత్రి ఐతేమాత్రం రెండవ మంత్రిత్వం వుండబోదు. అప్పుడు ఆఅవకాశం ఈముగ్గురిలో చివరివారికే వుండవచ్చునని ఒక గట్టివాదన. చూడాలి.

మంత్రిత్వాన్నాశించేవారిలో అధికార వర్గంవారిద్దరున్నారు. అందులో ఒకరు సీనియారిటీ క్లెయిమ్‌వున్నవారు; ఇంకొకరు కొత్తవారైనా పాతవారికంటే అర్హతక్కువైనవారుకాదు. బహుశా వీరిద్దరి ఆశలు నెరవేరకపోవచ్చు.

అసలు కథానాయకుణ్ణే మరచాము: మన మాజీ మంత్రి విశ్వప్రయత్నంలోనే ఢిల్లీలో మకాంపెట్టివున్నారట. ఆయన నంతకంపెట్టని అసమ్మతివారి స్టేట్మెంట్ సహాయంమీద ఆధారపడినవారు. ఆయన అవకాశం ఎంతవరకో మాకు తెలియదు.

ఇదీ ఈనాడు జనార్దనరెడ్డి మంత్రిత్వాన్నిగూర్చి, జిల్లా రెండవమంత్రిత్వాన్ని గూర్చి చేయగలిగిన వూహాగానం. రేపటి సంగతి ఎట్లావుంటుందో? ★

నెల్లూరు ముచ్చట్లు

(7వ పేజీ కొరవ)

హెడ్‌క్వార్టర్స్ డిప్యూటీ తాసిల్దారు శ్రీ ఎం. మహాదేవయ్యను పొదలకూరు తాసిల్దారుగా వేసి పొదలకూరు తాసిల్దారు శ్రీ ఎస్. ఎ. ఖాదర్‌ను ఇందుకూరు పేటకుమార్చారు. ఇందుకూరుపేటతాసిల్దారు శ్రీ బి. పార్థసారథిని నెల్లూరికి ల్యాండ్ అక్విజిషన్ స్పెషల్ తాసిల్దారుగా, ఆ స్థానంలో వుండిన శ్రీ ఎ. గోపాలరావును సూళ్ళూరుపేటకు, సూళ్ళూరుపేట తాసిల్దారు శ్రీ ఎస్. వి. రమణయ్యను నాయుడుపేటకు వేశారు. నాయుడుపేట తాసిల్దారు శ్రీసి హెచ్. రాధాకృష్ణమూర్తిని కోవూరుకు, కోవూరుతాసిల్దారు శ్రీ వి.కృష్ణమూర్తిని నెల్లూరికి భూసంస్కరణల స్పెషల్ తాసిల్దారుగావేసి, ఆ స్థానంలో వున్న శ్రీ సి. శంకర్‌ను ఉదయగిరికి మార్చారు.

జిల్లా పరిపాలనలో ఒక్కసారిగా యిన్ని ట్రాన్స్‌ఫర్లు జరగడం అరుదే. దీనిప్రభావం తాలూకాలమీద ఎట్లా వుంటుందో చూద్దాం.

ఒక్క యువతిని నల్గురు చెరిచారు!

వాళ్ళు మనుషులా పశువులా అనిపిస్తుంది. ఆ మాటంటే పశువులకుకూడా కోపమొస్తుందేమో. మేము అంతటి నీచులమా అని.

నాయుడుపేట తాలూకా, భీమవరంలో 20 తేది రాత్రి జరిగిన దారుణ సంఘటన ఇది. భూదేవమ్మ అనే పదహారేళ్ళ దొమ్మరి యువతిని అదేగ్రామానికి చెందిన నల్గురు యువకులు మానభంగం చేశారు. రాత్రి ఆమె ఒంటరిగా గుడిసెలో పడుకొని వుందిందట, మిగతాకుటుంబసభ్యులు ఆరుబయట నిద్రపోతున్నారట. అర్ధరాత్రి సమయంలో భక్తవత్సలురెడ్డి, శ్రీకృష్ణయ్య, మరొక ఇద్దరు హరిజనులు గుడిసె వెనుకవైపునుండి లోపలదూరి, నిద్రపోతున్న భూదేవమ్మ నోట్లో గుడ్డలుకుక్కి, బలవంతంగా ఎత్తుకుపోయి, దగ్గర్లోవున్న ఒక పశువులకొట్టాంలో (అకాశికిచెందినవాళ్ళు కదా) పడేసి, రాక్షస రతి సలిపారు. పాపం, తప్పించుకోలేక, నోరు తెరిచి అరవలేక ఆ అబల వాళ్ళ పశుబలానికి, తుచ్ఛ కామేచ్ఛకు దారుణంగా నిస్సహాయంగా నిశ్చలంగా బలిఅయిపోయింది

ముగ్గురి తర్వాత నాల్గవవాడు తనప్రతాపం చూపిస్తుండగా ఆమె ఎట్లాగో నోటిని గుడ్డ తీసేసి కేకలు పెట్టగలిగిందట. ఆ అరుపులువిని జనం పరుగెత్తగా పశువులు పారిపోయారట. మర్నాడు బాలాయపల్లె పోలీసులకు రిపోర్టుచేశారు. ఇంకా అరుర్ని దొరకలేదట.

ఈ రాక్షసకృత్యం చేసిన నల్గురిలో ఇద్దరి పేర్లుమాత్రం తెలిశాయి; పేర్లుతెలియని ఇద్దరు హరిజనులు కావడం గమనార్హం.

హత్యావార్త సవరణ

గూడూరు రైల్వే ప్లాట్‌ఫారమ్ మీద రామకృష్ణారెడ్డి అనే యువకుణ్ణి హత్యచేసింది 21 తేది మధ్యాహ్నం అని గత వారం వార్త యిచ్చాము. అది తప్పు. ఆ హత్య జరిగింది మధ్యాహ్నం కాదు; రాత్రి 9, 9-30 గంటల మధ్య. హంతకుడింతదాకా దొరికినట్టులేదు.

లోక్‌దళ్

జిల్లా లోక్‌దళ్ అధ్యక్షుడుగా శ్రీ ఇల్లల వెంకయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ కొల్లా రామలింగయ్య, శ్రీ తె. వి. కృష్ణయ్య, శ్రీ మారంరెడ్డి రాధాకృష్ణారెడ్డి, శ్రీ తొన్నం గద్ద దలమయ్య, శ్రీ కోసూరు పిచ్చయ్య; కార్యదర్శులుగా శ్రీ ఆరవటూమి రామచంద్రారెడ్డి, శ్రీ మందలపు రామయ్య, శ్రీ కోసూరు వెంకటస్వామి, శ్రీ బండెల రమణయ్య, శ్రీ గద్దం కోటయ్య, కోశాధికారిగా శ్రీ కారంసెట్టి వెంకట్రామయ్య ఎన్నికయ్యారు.


25 తేది శ్రీ దనెంకుల వరసింహం అధ్యక్షతన టి. వి. ఎస్. కళ్యాణమండపంలో జరిగిన సమావేశంలో ఈ కార్యవర్గం ఎన్నికైంది. ఆ సమావేశంలో రాష్ట్ర లోక్‌దళ్ నాయకుడు శ్రీ తుమ్మల చౌదరి కూడా ప్రసంగించారు.

నెల్లూరు బజారు

మొలగొలుకు	1200-00
2508	1000-00

★

జ్యోతిష్యం



రెనావద్ధతి ప్రకారము చేతి బొటనవేలిని బట్టియు, జ్యోతి వద్ద తిలో దిగ్రివి బట్టియు, ఇటలీ పద్ధతి ప్రకారం చేతి ఆకారమును బట్టియు, మన దేశ సంప్రదాయమునుబట్టి చేతిని పరిశీలించి విపులముగా చెప్పబడును.

ప్రొఫెసర్ కె. ప్రేమ్‌కుమార్

అజంతా హోటల్ - నెల్లూరు

శ్రద్ధాంజలి

మద్రాసులో 18వ తేది దివంగతులైన

శ్రీ శీలం బాలయ్య

గారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నాము.

1. ఎస్. సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ బ్రాంచి మేనేజరు యల్. ఐ. సి, చిత్తూరు.
2. డా. ఎ. వి. రమణారెడ్డి, యం. బి. బి. ఎస్. కోవూరు.
3. డా. వి. సుందరయ్య, యం. ఎస్. (ortho) కాకినాడ.
4. పేరిశెట్టి శ్రీనివాసులు, కోవూరు.
5. బి. వి. శేషయ్య, బి. ఎ. బి. ఇ. డి. నెల్లూరు

శివారెడ్డి పద్యాలు

కృష్ణ కావేరి కల్యాణి

భూలోక స్వర్గఖండము
కైలాసము, యిదియపూర్వకాశ్మీరము వె
య్యేలా యింతకు యీకవి
కాలయు యిద్దని శిల్పచాతురిబోగరజ

కమ్మగిటకృష్ణ, కావేరివిమలాని
యుగ్గిలి విందుత్రోవమిది
కౌగిలించు పంచకల్యాణి యువరాణి
యింతకంటె స్వర్గమేరెలేదు!

రాజమహాల బొయ్య దర్శింపగాబల్ల
ఎవ్వరెవ్వశిఖర మెక్కడల్ల
కంట్రాజారదల్ల కాశ్మీరులోతుల్ని
రానుపోనువెతల రతుమదల్ని!

అమగుబెడితెనాదా అద థియ్యేటర్లో,
కూరుచుంటెదాదా కుర్చీమీద
షుచ్ఛిగంతులేస్తు వుయ్యాలజంపాల
లూగెదవు పూలదోలికల్లో!

త్యాగమునకు మాదు మాగుంటసోదర్ల
యోగమునకు నేర్పుకూర్చుకిదొక
గొప్పలాంచనమ్ము గుర్తు యీసౌధమ్ము
అందమైన అవరనందనమ్ము!

మల్లెమాల మంత్రి మనజనార్దనరెడ్డి
ఏడొయెదాశెప్పి రెంతమందో
సీనికార్లకవికి చెవురొచ్చికూర్చుంది
సగమువగమువిన్న నదుకున్న

విందుకేసుబోల ఎందుకొచ్చినబారి
నేట్లొకాకిబట్ట గెంటకుంది
పేడబెల్లమొకసె పెద్దాం చిన్నాం
రెట్టమతముకాదు ముట్టిబోగరు

మంత్రి భవనం

ఉరికినారు ముందు కు శ్రీదులయ్యారు
పదిలొలతీలాది, పస్తరాంతు
ఆంధ్రలోన, ప్రగతి అభ్యున్నతికిసాకి
వెంక్టరామరెడ్డి వెదకటల్ల!

పదిలొదాటినంతే పట్టభద్రులగారు
కొంపమునిగిపోదు కొల్వరాదు
పైపుకెన్నుబెయ్య ప్రాణదీపినేము
చారుమాలశీల పొరథంల!

కొందరుమేధకొంరు
మందమతులకొంతమంది
మనకుదెఱసు మీ
కందరుబిడ్డలు వాకటే
యిందులకునిదర్శనమ్ము యీవుభవనమూ

ఆర్. ఎల్. రెడ్డి

దాతల్లో ప్రథములు
పీఠిపిఠాయితికి దొడ్డనిలయము, పహ్వా!
ఏతన్మాత్రుదె ప్ర
ఖ్యాత యశోధనుడు మనుడు ఆరెల్‌రెడ్డి!

★

మార్కెట్ కమిటీలు

(8 వ పేజీ కొరవ)

అనుయాయులు. రంగారెడ్డిగారు పాత కమిటీలో సభ్యులు; గునుపాటికి ముఖ్యుడు. ఈయన వాక్కాటిని ఎందుకు వేశారు అంటే ఆయనే మూడు కారణాలు వూహిస్తున్నారు; అందులో ఒకటిగునుపాటికి తనకు మధ్య విభేదాలుసృష్టించడానికి వేసిన ఎత్తుగడా అని అతని అనుమానం. మేము ఆవిధంగా అనుకోవడం లేదు. గునుపాటికి కూడా ప్రాతినిధ్యమిచ్చామనిపించుకోడానికి వేసివుండవచ్చు.

మార్కెటింగ్ కమిటీలు ఇప్పటివరకు చేసిందేమీలేదు; పెద్దగా చేయగలిగిందీ లేదు. తినే ఉద్దేశ్యమున్నవారికి మంచి అవకాశమని ఒకరన్నారు. అదేగదా ఇప్పుడు కావలసింది!

వివిధ తాలూకా కమిటీలకు నియమింపబడినవారి పేర్లు దిగువ ఇస్తున్నాము.

నెల్లూరు తాలూకా

దేశిరెడ్డి వెంకటరమణారెడ్డి (మనుబోలు), అన్నోటి కుంకాళయ్య (జగదేవిపేట), కొండూరు సుబ్బరామరెడ్డి (సర్వేపల్లి), కాటంరెడ్డి జయరామరెడ్డి (నారికేళపల్లి), పసుపులేటి సుబ్బయ్య (మడమనూరు), నంబూరు వెంకటయ్య (ఆమంచర్ల), ఆకొల రంగారెడ్డి (జగదేవిపేట), చిట్టమూరు సుందరరామరెడ్డి (ఇస్కపాళెం)

వ్యాపారస్తుల ప్రతినిధులు: మంకు వెంకటేశ్వర్లు, నూనె ఆదిశేషయ్య, కనుమర్లపూడి తిరుమలరావు.

కోవూరు

చక్కా రామయ్య (కొత్తవంగల్లు), భీమరాటి వెంకయ్య (అన్నారెడ్డిపాళెం), వలగిట్ల వెంకారెడ్డి (అల్లూరు), కీర్తి రామయ్య (తూర్పు గోగులపల్లె), రేబాల రామచంద్రారెడ్డి (నార్తుమోపూరు), పాలిచర్ల బలరామరెడ్డి (నార్తురాజుపాళెం), ఏనుగ ఇంద్రసేనరెడ్డి (ఇస్కపాళెం) మారంరెడ్డి రామకృష్ణారెడ్డి (రాటాకుల దిన్నె), కాటంరెడ్డి వెంకటరామరెడ్డి (వరుగుపాడు).

వ్యాపార ప్రతినిధులు: దాసరి [illegible] సరవి [illegible] దుగ్గిశెట్టి [illegible] మహేశ్వరరావు ([illegible]) రామిరెడ్డి పాండురంగారెడ్డి (వరుగుపాడు), రవనం వెంకటేశ్వర్లు (కోవూరు).

గూడూరు

గూడూరు శ్రీనివాసులరెడ్డి (గూడూరు), ముప్పాల వల్లంరాజా (పాలిచర్ల) దువ్వూరు రంగారెడ్డి (చింతవరం), పల్లా రామసుబ్బయ్య (చెన్నూరు), ఎస్. వి. లతీఫ్ (గూడూరు), పల్లా గోపాలరెడ్డి (రెబ్బవల్లి), పాలిచర్ల బంగారమయ్య (ఓరూరు), ఎల్లసిరి శ్రీనివాసులరెడ్డి (చెన్నూరు).

వ్యాపార ప్రతినిధులు: వాయుగుండ్ల సుబ్బారాయుడుశెట్టి (గూడూరు), చేవూరు రంగారెడ్డి (చెన్నూరు), పేటేటి వెంకటరమణయ్య (గూడూరు).

వెంకటగిరి

పెళ్లి పుల్లారెడ్డి (డక్కిలి), గూడూరు భాస్కరరెడ్డి (జయంపు), చెలికం శంకరరెడ్డి (మాధవయ్యపాళెం), ఓరేపల్లి వెంకటసుబ్బయ్య (మాజీ ఎం.ఎల్.ఎ.), బద్వేలి వెంకటకృష్ణారెడ్డి (మన్నూరు), గంగినేని మునుస్వామినాయుడు (లింగసముద్రం).

వ్యాపార ప్రతినిధులు: పి. పున్నైపరెడ్డి, బల్లి వెంకటరత్నంశెట్టి, బి. రవికుమార్. (ముగ్గురూ వెంకటగిరీయులే).

ఆత్మకూరు

దేవిరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి (రేవూరు), వడ్డిపల్లి రామిరెడ్డి (బట్టేపాడు), ఉప్పల సోమసుందరమూర్తి (సోమశిల), కాట్రగుంట చంద్రశేఖర నాయుడు (కమ్మవారిపాళెం), దేవరాల రూనాదయ్య (డి. సి. పల్లి), కాటమల్లి (కణవాయి).

వ్యాపారప్రతినిధులు: పెనలతిమ్మయ్య (ఆత్మకూరు), గుంటూరు నరసింహులుశెట్టి (ఆత్మకూరు), రాజా వెంకటసుబ్బయ్య (వాసిలి).

ఉదయగిరి

కోటంకి శివరామయ్య (నందవరం), గాజులపల్లి వెంకటేసుబ్బారెడ్డి (గర్భింతం వారి పల్లె), వేమన వెంకయ్య (చందులూరు), వందలపాడు వెంకటేశ్వర్లు (కాంచెరువు). అల్లంపాటి చిన్నారెడ్డి (బ్రాహ్మణపల్లి) నందాల నరసింహులు (నందవరం)

వ్యాపార ప్రతినిధులు: పువ్వాడి సుబ్బరాయుడు (లక్ష్మీపురం), నందల మల్లయ్య (ఉదయగిరి), వాయుగుండ్ల సుబ్బయ్య (ఉదయగిరి).

అన్ని కమిటీలకు చెర్మెన్ ఎన్నిక ఈవారంలో జరగబోతుంది.

★

మేము-మీరు

(2వ పేజీ కొరవ)

"ఈ సభ ముండ మోస్తుంది!"

-అని ఆశీర్వదించారు కళాప్రపూర్ణ డాక్టర్ మరుపూరు కోదండరామరెడ్డిగారు. శ్రీ ఆర్. ఎల్. రెడ్డి జన్మదినోత్సవ సభలో జరిగిన రభసను మీరు ఎందుకు రిపోర్టు చేయలేదో (జూలై 26) అర్థం కాలేదు. తాలికోట సభలో కోదండరామరెడ్డిగారు తిక్కన కాలంలో కవులనుగూర్చి అసక్తిదాయకంగా ప్రసంగిస్తుండగా, వేదిక నలంకరించిన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, ఆర్. ఎల్. రెడ్డిగారలు సమయం మించిపోతూందని కాలోరు హెచ్చరిస్తూ, ఒకచీటీ అందించారు. ఆ చీటీ చూడగానే కోదండరామరెడ్డిగారు మండిపడి, రావల్సిన ఆతిథి రాకపోవడంవల్ల, గరిమాలితనను మాట్లాడమని కోరారు; తాను మాట్లాడుతుండే మధ్యలో ఆపమంటున్నారని; తనప్రసంగాన్ని పదన్నుతో ఆసక్తిగా వింటుండగా మధ్యలో అడ్డుపుల్ల వెయ్యడం అవమానకరమని అటూ, కడవల 'ఈ సభ ముండమోస్తుంద'ని ఆశీర్వదించి దిగిపోయారు. తర్వాత కార్యనిర్వాహకులలో ఒకరువచ్చి సభాముఖంగా కోదండరామరెడ్డిగారికి క్షమాపణ చెప్పారు.

సాధారణంగా జరగని ఈ సంఘటనను మీరు ప్రస్తావించకుండా వదిలెయ్యదగ్గం కాదు.

నెల్లూరు -ఎం. కృష్ణమూర్తి

★

జనవాణి

(2 వ పేజీ కొరవ)

పెలు తొలగింపచేశారు; పునాదిరాయి వేయించారు. మరితర్వాత? ఇక పునాది రాయిగా మిగిలిపోవల్సిందేనా?

నాగులవెల్లటూరు -ఎం. శ్రీనివాసరావు

సినిమాపాటలు-కొత్తదరువు!

సినిమాథియేటర్ వాళ్ళు ఇటీవలొక కొత్త టెక్నిక్ కనిపెట్టారు. సినిమాలో పాటవచ్చినప్పుడు శబ్దం ఎక్కువచేస్తారు; పాట అయిపోగానే మామూలు స్థాయికి తెస్తారు. ప్రతిపాటకూ ఇదేదరువు. చెవులు చిల్లులుపడిపోతున్నాయి. అదొక ప్రత్యేకాకర్షణగా థియేటర్‌వాళ్ళు భావిస్తున్నారేమో గానీ, ఈ టెక్నిక్‌వల్ల ప్రేక్షకుల చెవులు దిమ్మెక్కిపోతున్నాయి.

సంగీతం మధురంగా వినిపిస్తే రసానందం. వినలేకుండా చేసినట్లుండాలిగాని రోకలిపోటు మాదిరి వుండకూడదు. ప్రేక్షకుల్ని ఈ సంగీతపు పోట్లనుండి తప్పించడానికి అధికారులైనా చెయ్యిచేసుకుంటే బాగుంటుందని మనవి.

-ఒక ప్రేక్షకుడు

★

పంచాంగం

సువృష్టి

ఆగస్టు 2 తేది మొదలు 10 తేదివరకు సువృష్టి.

ఆశ్లేషకార్తె

ఆగస్టు 2 తేది రాత్రి 2.48 గంటలకు ఆశ్లేషకార్తె ప్రవేశం. వర్షించుకార్తె.

ఆగస్టు తిథులు

2 శని షష్ఠి ప. 11.56 గం. వ.
3 ఆది సప్తమి ఉ. 9.36 గం. వ.
4 సోమ అష్టమి ఉ. 7.08 గం. వ.
నవమి తె 4.45 గం. వ.
5 మంగళ దశమి రా. 2.52 గం. వ.
6 బుధ ఏకాదశి రా. 1.16 గం. వ.
7 గురు ద్వాదశి రా. 12.00 గం. వ.
8 శుక్ర త్రయోదశి రా. 11.17 గం. వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరకాపు

★

దేవాలయములు

ప్రాచీన సాంప్రదాయికముగ శిల్పశాస్త్రరీతిగ దేవాలయములు మండపములు వగైరాల నూతననిర్మాణములు జీర్ణోద్ధరణలు, మరమ్మత్తులు, శిలావిగ్రహములు, దేవతామూర్తులువగైరాలకు

ఎం. వి. సుబ్రహ్మణ్యం B.A.B.L.
స్థపతి
8-20 రంగనాయకులపేట - నెల్లూరు

శ్రీ సర్వోదయ ఐ. టి. ఐ.

(భారత ప్రభుత్వము వారిచే గుర్తింపబడిన సంస్థ)
బారకాసు - నెల్లూరు

డ్రాఫ్ట్సుమేన్ సివిల్, ఫిట్టరు, మోటర్ మెకానిక్ కోర్సుల మొదటిబ్యాచ్ క్లాసులు 6-8-80వ తేదీ నుండి జరుగును, రెండవబ్యాచ్ 21-8-80వ తేదీన ప్రారంభింపబడును. అప్లికేషను తీసుకొనుటకు ఆఖరుతేది 20-8-80. ప్రాస్పెక్టస్ ఖరీదు రు 5/-. స్త్రీలు కూడ అర్హులు. స్టయిఫండ్ ఇవ్వబడును.

పొడిగించబడినది

శ్రీ భవాని I. T. I.

రంగనాయకులపేట, నెల్లూరు

(గవర్నమెంటు I. T. I. పరీక్షలకు పంపబడును)

డ్రాఫ్ట్సుమేన్(సివిల్), ఫిట్టర్, మోటారుమెకానిక్ 2 సం॥ కోర్సులలో శిక్షణపొందుటకు 10-8-80 లోగా అప్లికేషను ఫారములు రు. 3/- చెల్లించి పొందవచ్చును.

ఆధునిక మిషన్లుగల భవానివర్క్‌షాపువారి సహాయ సహకారములతో మిల్లింగు, గ్రైండింగ్, మిషనింగ్ అలైడ్ ట్రైనింగ్ యివ్వబడును

N. B. K. R. INSTITUTE OF SCIENCE & TECHNOLOGY

VIDYANAGAR-524 413, NELLORE DT. (A. P.)

ADMISSION TO B. TECH COURSES : 80-81

The last date for the receipt of applications for the above courses is extended to 16th AUGUST 1980. Consequently, the date of Entrance Test Stands Postponed to 24th AUGUST, 1980.

Vidyanagar
25th July, 1980

PRINCIPAL

khaitan fans
ఖైతాన్
సీలింగ్ ఫ్యాన్లు
రూ 40/- గొప్ప తగ్గింపు
బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి - నెల్లూరు
ఫోన్ : 1212 ఆండ్ 78

Lt/Lk. Electrician Training Classes

We are glad to announce that M/s Larsen & Toubro Ltd., Switchgear Division, Hyderabad, are conducting Electrician Training Classes for two days i. e. on 21st & 22nd August 1980, at Hotel Simhapuri Nellore. Interested candidates (having experience in electrical field) may send their application for selection for the above class on or before 11-8-1980 to the sponsor. Seats are limited. Selection of candidates is entirely left to the discretion of sponsors.

Sponsors :
RAMAKRISHNAIAH ENGINEERING CO.
Authorised Stockist : L & T Starters
Opp : New Talkies,
NELLORE-(A. P.) Phone : 1674

భవన నిర్మాతలు ఎన్నుకునేది



చార్మినార్
ఆస్‌బెస్టాస్ సిమెంట్
డోరియా రేకులు
○ మన్నికైనవి
○ వాతావరణంవలన చెక్కుచెదరనివి
○ అగ్నిని నిరోధించగలవి
○ అదా అయినవి
హైదరాబాద్ ఆస్‌బెస్టాస్
అత్యధికంగా అమ్ముడుపోతున్న, ఎగుమతి చేయబడుతున్న భారతదేశపు ఆస్‌బెస్టాస్ సిమెంట్ ఉత్పాదనలు
దేవిరెడ్డి నమ్మళవార్ రెడ్డి ... నెల్లూరు జిల్లా (ఫోన్ : 85)
ఎ. వెంకటేశ్వర్లు అండ్ సన్స్ ... నెల్లూరు - 524 001 (ఫోన్ : 2)
రావు అండ్ కుమార్ ... నెల్లూరు-524 001 (ఫోన్ : 895)
నక్షత్రాద్రి ఏజన్సీస్ ... నెల్లూరు - 524 003 (ఫోన్ : 831)
ఎమ్. రామకృష్ణ రెడ్డి ... నెల్లూరు జిల్లా (ఫోన్ : 321 PP)
ఉంగుటూరు గురవయ్య అండ్ కంపెని ... నెల్లూరు జిల్లా (ఫోన్ : 178)
లక్ష్మీ ట్రేడింగ్ కంపెని ... నెల్లూరు (ఫోన్ : 363)
పక్కిరెడ్ల వీరయ్య ... నెల్లూరు (ఫోన్ : 2230)
రహీమ్ టింబర్ డిపో ... నెల్లూరు జిల్లా (ఫోన్ : 18)
8014

సభలు-సమావేశాలు

(12వ పేజీ తరువాయి)

తంతో, అర్ధంచేసుకుని రచనలు చేసేవారు మరికొందరు. ఈనాడు తెలుగుసాహితీ లోకంలో మొదటిరకం రచనలకే ఎక్కువ ఆదరణలభిస్తూంది. మార్కెట్లో అవే ఎక్కువగా చెలామణీ అవుతున్నాయి. తమచుట్టూ పరచుకునివున్న సమాజంపట్ల రచయిత్రికి లోతుగా శాస్త్రీయావగాహన లేకపోవడంవల్ల "కావల్యా సుప్రజా రామా"తో నవలలు ప్రారంభమై. "నా చేత ఈ నవలరాయించిన కల్యాణ శ్రీని వాసునివద్మచరణాలకే ఈరచన అంకితం" అంటూ ముగుస్తున్నాయి. అరడుగులఎత్తు గిరజాలజుత్తు, పడవకారు, టీ ఎస్టేట్ యాజమాన్యంగలిగిన రాజశేఖరంలు, అందమైన సెక్రెటరీలు...వీరు నవలల్లోని ప్రధానపాత్రలు. నిత్యజీవితంలో ఎదురయ్యే బాధలను, సమస్యలను, చేదు అనుభవాలను కానే పైనా మరపించవేసి, ఏ సుందరాంబరవీధులలోనో విహరింపజేయడమే తమలక్ష్యమని కొందరు రచయిత్రులు బాహాటంగా చెప్పుకుంటున్నారు. పాఠకులను ఒకరకం మత్తులో, మైకంలో ముంచెత్తడమే ఈ రచనల వుద్దేశం.

ఐతే రచయిత్రులందరూ ఈ కోవకు చెందినవారని, నవలలన్నీ పలాయనవాదంతో నిండినవనీ అనడం సరికాదు. సామాజికదృష్టితో, నగటుమనిషి జీవితవాస్తవికతను ప్రతిస్పందించే రచనలు. రంగనాయకమ్మగారి 'స్వీట్ హోం' లాంటివి. రాకపోలేదు. వాసిరెడ్డి సీతాదేవి 'ఉరితాడు', 'మరీచిక', 'సమత', ద్వివేదుల విశాలాక్షి 'మారిన విలువలు', ఆనందారామం 'అజ్ఞాత బంధం'- ఇవన్నీ సామాజికావగాహన దట్టంగా వున్న రచనలు. వాసిరెడ్డిసీతాదేవి 'ఉరితాడు'లోనాయిక "కట్టినవాడికిలేని గౌరవం ఆ మాంగల్యం మీద నాకెందుకుండాలి? నాగొంతుకా ఉరితాడు నే తగిలించుకోలేను. నేనే తెలిసి అతనిముఖానకొట్టి వచ్చేశా.... నామొగుణ్ణి నేను వదిలేస్తే తప్పా? పెళ్ళాన్ని వదిలేసిన మగాణ్ణి ఎవరూ చిన్నచూపు చూడరేం....'' అంటుంది. ఇంత 'విప్లవాత్మకం'గా రాసిన రచయిత్రులు చాలా కొద్దిగా కన్పిస్తారు. అసలు ఈనాటి రచయిత్రులమీద మార్క్సు ప్రభావం దాదాపు శూన్యమనే చెప్పాలి. రచయిత్రులలో ఎక్కువమంది సినిమాలను దృష్టిలో పెట్టుకొని 'సినిమాటిక్ నవ'లలనే రాస్తున్నారు; వాటికే ఎక్కువ గిరాకీవుంది.

ప్రజలలో మూఢాచారాలు, మూఢవిశ్వాసాలను పెంపొందించే రచనలుకూడా ఈ రోజుల్లో విరివిగా వస్తున్నాయి. రచయిత్రులలో శాస్త్రీయ దృక్పథం కొరవడడమే దీనికి కారణం.

_సరిగ్గా ఈమాటలేకాకపోయినా, ఇంచుమించు డాక్టర్ భారతిగారి ఉపన్యాససారం యిదే. ఈనాటి రచయిత్రుల నవలలపై లోతుగాకాకపోయినా, నిష్పాక్షికంగాను, విశితంగానూ విశ్లేషించగలిగిందామె. ఆమెను శ్రీ ఆర్. ఎల్. రెడ్డి సన్మానించారు.

ఇదీ మొల్లజయంతి. ఆర్. ఎల్. రెడ్డిగారు తవతల్లి సరస్వతమ్మగారిపేర ఈ మొల్లజయంతి వర్ధమానసమాజంవక్ష లో జరిపిస్తుండేవారు. ఈసారి ఎందువల్లనో దక్కన సాహిత్యసదస్సుకు ట్రాన్స్‌ఫర్ చేశారు.

○ ○ ○

21 తేది శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ రామాయణ ప్రాశస్త్యాన్నిగూర్చి రమ్యంగా రసవంతంగా ప్రసంగించారు. భారతీయ నాగరికతకు, సంస్కృతికి రామాయణ మహాభారతేతిహాసాలు మూలకందమని; భారతీయులు తరతరాలుగా ఆ కావ్యాలను చదివి తమ నడవడికను రూపు దిద్దుకొంటున్నారని అయనన్నారు. పాశ్చాత్య సాహిత్యరంగానికి డాంటే మహాకవి ఇప్పుడు లాంటివాడని టి.ఎస్. ఇలియట్ వర్ణిస్తారు. అట్లాగే భారతీయ సంస్కృతికంతటికీ కేంద్రబిందువు వాల్మీకి. సమాజంలో మనుషులు ఒకరితో ఒకరు ఎట్లా వ్యవహరించాలన్న రహస్యాన్ని సాహిత్యంలో ఆవిష్కరించినవారు వాల్మీకి. అందువల్లనే ఎన్నియుగాలు గడచినా రాముడు ఆదర్శ పురుషుడుగా, సీత ఆదర్శమహిళగా ఆరాధింపబడుతున్నారు. అన్నదమ్ముల మధ్య బాంధవ్యం, భార్యాభర్తలమధ్య అనురాగం ఎట్లావుండాలన్నది వాల్మీకి చెప్పారు. కడకు శత్రువుతో ఎట్లావ్యవహరించాలో రావణు మరణానంతరం అగ్నిసంస్కారం చేయాలని వచ్చిన విభీషణునితో రాముడు పల్కిన పలుకుల్లో తెలుపుతారు. రావణుడు నీవలె నాకూ సోదరుడని; 'మరణాంతాని వైరాణి' అంటాడు రాముడు.

లంకలో హనుమంతుని ఇంద్రజిత్తు బంధించి రావణునివద్దకు తీసుకుపోగా. నిండుసభలోవున్న రావణునిచూసి హనుమంతుడు "అహోరూపం, అహోధైర్యం అహో సత్వం, అహోద్యుతి, అహో రాక్షసరాజస్య సర్వలక్షణ లక్షితః" అనుకుంటాడు. శత్రువులమధ్య ఇట్లాంటి సంస్కారం వుండాలని చెప్పారు వాల్మీకి.

_ఇట్లాసాగింది శేషేంద్రశర్మగారి ప్రసంగం-అడుగడుగునా వాల్మీకి రామాయణాన్ని ఉటంకిస్తూ, శ్లోకాలు ధారాళంగా వల్లిస్తూ. ★

పెండ్లిండ్లు

(12వ పేజీ తరువాయి)

వివాహం 4 తేది వి. ఆర్. కాలేజిలో జరిగింది.

ప్రత్తివారి పెండ్లి

ప్రత్తి రాఘవయ్య (వెంకటసుబ్బయ్య) కుమారుడు. శ్రీ సాయి స్టోర్సు యజమాని వెంకటకృష్ణయ్యకు; కాకినాడ-శ్రీ మాజేటి పల్లంరాజు పుత్రిక నాగమంగ పద్మావతికి నెల్లూరు పాండురంగ అన్నదానసమాజంలో పెండ్లి జరిగింది.

వరిగొండ పెండ్లి

శ్రీ చింతంరెడ్డి సుబ్బారెడ్డి పుత్రిక రాజేశ్వరికి, స్వర్గీయ ఉప్పటూరి సుబ్బారెడ్డి కుమారుడు సాయిప్రసాద్‌కు 6 తేది టవున్‌హాలులో పెండ్లిజరిగింది.

న్యాయమూర్తి పెండ్లి

నేరస్థులకు భయంకరుడుగా, న్యాయానికి భద్రుడుగా పేర్గాంచిన నెల్లూరు అడిషనల్ జిల్లాసెషన్సుజడ్జి శ్రీ ఎ. వీరన్న తనకుమార్తె లల్లి (లలితకుమారి). శ్రీకాకుళంజిల్లా కోటవాని శ్రీ అప్పన్న కుమారుడు పట్టాభి (పట్టాభిరామనాయుడు) వివాహం జూలై 28 తేది సింహాచలంలో జరిగింది. ఆ కల్యాణ వేడుకల్ని ఘనముగా జరిపించారు. 6 తేది నెల్లూరులో శ్రీ ... కల్యాణ నిలయంలో ఉపాహారవిందు గావించారు.

'గుంటూరు' వివాహం

కరుడైన కాంగ్రెసువాదిగా నెల్లూరీయులు ఎరిగిన స్వర్గీయ గుంటూరు సుబ్బరామయ్య తనయుడు, అంటే కావలి. జవహర్ భారతి కాలేజీ లెక్చరరు శ్రీ గుంటూరు గోపాలకృష్ణమూర్తి సోదరుడు ఇండియన్ ఆర్మీ మేజరు డాక్టర్ జి.ఎస్. ఎన్. మూర్తి ఎం.డి.,డి. ఎం.ఆర్.డి. మార్కాపల్లి, ఆకాశవాణి అసిస్టెంటు ప్లానింగ్ ఆఫీసరు శ్రీ టి. సుబ్రహ్మణ్యం కుమార్తె సూర్యకాంతం బి.ఏ. కాం. జూలై 3 తేది రాజమండ్రి వాసేవివారి సత్రంలో వివాహం జరిగింది.

తిరుపతిరెడ్డి కుమారుడు

ఆజాన్మ్యతృత్వానుబంధిన సోదర్యులు, స్నేహపాత్రులైన మిత్రులు కుడుగంటి తిరుపతిరెడ్డి కుమారుడు శ్రీనివాస ప్రసాదరెడ్డికి: నరసపేట శ్రీనివాసపురంవాసి శ్రీ మదుకూరి సాంబయ్య కుమార్తె విజయకు జులై 4 తేది టి. వి. ఎస్. కళ్యాణసదనంలో వివాహం జరిగింది.

కూనపరెడ్డి పెండ్లి

పత్తేకూనాకోటవాని శ్రీ కూనపరెడ్డి వెంకయ్య కుమారుడు; అంటే, కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకి - జి. వి. ఎ. పి. ఎస్. ఇ. ది. ఉద్యోగులు కోదండరాం, శ్రీనివాసుల, గోపాల్, విజయకుమార్ సోదరుడు జనార్దనరావుకు; శ్రీ ఆకహరి రమణయ్య కుమార్తె స్వర్ణకుమారికి జులై 2 తేది వి. ఎ. ఎం. హైస్కూలులో పరిణయం జరిగింది.

వి. ఎ. ఎం. హైస్కూలుకూడా ఒక కళ్యాణవేదిక కావడం యిదేమొదలా? ఆ ప్రాంతీయులకు అందుబాటు.

సుదక్షిణ - శంకరనారాయణ

న్యాయవాదిగా ఎంతటి ప్రసిద్ధుడో, కవి పండితుడుగా అంతటి ప్రముఖుడు, సంస్కృతాంగ్లాంధ్రభాషలలో నిష్ణాతుడు శ్రీ గుర్రం వెంకటసుబ్రహ్మణ్యంకుమార్తె సుదక్షిణ, శ్రీరంగంవాసి శ్రీ జి. కృష్ణస్వామి కుమారుడు ఉత్తరప్రదేశ్‌లో సేల్స్ ఇంజనీరు శంకరనారాయణకు మే 18 తేదిన తిరుచానూరులో వివాహం జరిగింది.

మంత్రాలులేని పెళ్లి

విశ్వల్పె పాలిక్లినిక్ ఉద్యోగి ఎల్. దశరథరామయ్య కుమార్తె శాంతికిరణకు, కోవూరు చంద్రి ఆదిశేషయ్యగారి అబ్బాయి చంద్రశేఖర్‌కు 4 తేది క్లాత్ మర్చంట్సుహాల్లో పెళ్ళి జరిగింది. మంత్రాలు తంత్రాలులేవు. ఆశీర్వచనాలు, పూలమాలలు-అంతే. ముచ్చటగా హాయిగా జరిగింది. ★

జమీన్‌రైతు చందా

సంవత్సర చందా	రు 25-00
6 మాసములకు	రు 13-00
విడిప్రతి	రు 00-50

♦ ఇల్లు అమ్మబడును ♦
నెల్లూరు బాలాజీనగర్‌లో 60 అంకణముల స్థలం, అందులోని 25 అంకణములు 1979 లో క్రొత్తగా కట్టబడిన ఆధునికమైన స్లాబ్ కట్టుబడి మిద్దె ఇల్లు అమ్మబడును.
— వివరాలకు —
ఫోన్ : 1613.

సినిమా అంటే ఏమిటో పూర్తిగా తెలియనివారు చిత్రనిర్మాణంలో దిగుతున్నారు. వారివల్లనే పరిశ్రమ దిక్కూచిలేని నావ అవుతూంది!

సినిమా తీసి చూడకు!

కొన్ని విషయాలు చెపితే నమ్మశక్యంగా కనిపించవు. అవి అనుభవంలోకి వస్తే ఆశ్చర్యంగా వుంటుంది. సినిమాలు తీయడానికి వచ్చేవాళ్ళ సినిమా నిర్మాణాన్ని గురించి ఏమీ తెలుసుకోకుండానే వస్తూ వుంటారని ఒక విమర్శ వుంది. ఇది నిర్మాతలందరికీ వర్తించకపోయినా కొంతమంది నిర్మాతలను చూస్తే లక్షలాది రూపాయలు తీసుకొచ్చి ఈ సినిమా సముద్రంలో ఎందుకు పారేసుకుంటారో అర్థంకాదు. వెనకటికి ఒక పెద్దమనిషి సినిమా తీద్దామని మద్రాసొచ్చాడట. సినిమా ప్రారంభమైంది. షూటింగ్ ముగిసి ఎడిటింగు జరుగుతోంది. ఎడిటింగ్ రూములో ఒకరోజు ఎడిటర్ (ఫిలిమ్ ఎడిటర్) తన అసిస్టెంట్‌తో "సిమెంటు అయిపోయింది, ముందే చూసుకోవద్దా యిటువంటివన్నీ. ఇప్పుడెలా!" అనడం విని చిరచిరలాడుతూ మన నిర్మాతకి ఫ్లాష్! పావు గంట తిరక్కముందే ఒక బస్తా సిమెంటు తెప్పించేశారు నిర్మాత. చాలకపోతే ఇంకా తెప్పిస్తానండి అయ్యా" అంటూ. ఎడిటరు గారికి నోటమాట రాలేదు. అక్కడున్న అసిస్టెంట్ కుర్రాళ్ళు నవ్వు ఆపుకోలేక పని ఆపేసి బయటికి పరుగెత్తుకొచ్చి అరగంట సేపు నవ్వుకున్నారట. కత్తిరించబడిన ఫిలిమ్ను అతికించడానికి ఉపయోగించే ద్రావకాన్ని "ఫిలిమ్ సిమెంట్" అంటారని ఆ పెద్దమనిషికి తెలియదు, పాపం. ఈ ఫిలిమ్ సిమెంటు మన ఇంక్ బాటిల్ సైజులో వుండే సీసాలలోనే, (సాధారణంగా) ఎడిటింగ్ టల్లమీద వుంటుంది. సినిమా తీయాలంటే ఇటువంటి చిన్నచిన్న విషయాలు తెలిసివుండాలనికాదు - పరిశ్రమకి ఎటువంటి అమాయకులు నిర్మాతలుగా వస్తున్నారో అర్థంకావడానికే పైసంఘటన ఉదహరించాను. ఈసంఘటన నిజంగా జరిగిందేనని, జోకుకాదనీ, నా ఎడిటర్ మిత్రుడొకాయన చెప్పినప్పుడు నమ్మలేక పోయాను. కానీ, ఈ మధ్య ఒకనిర్మాత సినిమారంగంలోకి ప్రవేశించిన పద్ధతి, సినిమాతీసినతీరు స్వయంగా చూశాక నాకు మతిపోయినట్లయింది.

ఆయనది కృష్ణాజిల్లా. రెండు మూడు లారీలున్నాయి. అరచేతుల చొక్కా, పంచె కట్టూ, బుర్రమీసాలూ, మనిషి మంచి ఎత్తరి. నాకు ఆయనతో పరిచయమైంది,

> మా మద్రాసు సినీ ప్రతినిధి
> 'పాదుషా'

రెండుసినిమాలు తీసిన అనుభవమున్న ఒక నిర్మాత మిత్రుడిద్వారా. నా నిర్మాత మిత్రుడు మద్రాసులోని ఒక పెద్ద హోటల్లో వుంటూ తన మూడోచిత్రానికి సన్నాహాలు చేసుకుంటూ వున్నారు. ఈయనదికూడా కృష్ణాజిల్లాయే. బాగా చదువుకున్నవాడు. వేరేవ్యాపారంలో అనుభవంగడించినవాడు. లౌక్యం పెద్దమనిషి స్వతహాగా చాలా మంచివాడట. చాలా అమాయకుడుకూడానని ఆయన్నిచూసిన తక్షణం తెలిసిపోయింది. నా నిర్మాత మిత్రుడికి ఆయనతో అంతకు ముందే పరిచయంవుంది. నా ప్రొడ్యూసరు మిత్రుడిపేరు రావుగారు.

ఒకరోజు నేనూ రావుగారూ హోటల్లోంచి బయటికొచ్చి బజారుకెళదామని కారెక్కబోతున్నాము. రోడ్డుకి అవతల వైపునుంచి రావుగారిని పేరుపెట్టిపిలుస్తూ రోడ్డుకి అడ్డంపడి వస్తున్నాడా పెద్దమనిషి. మహా రద్దీగావుండేరోడ్డది. ఆయన రోడ్డు దాటి యివతలికివచ్చేదాకా మా ప్రాణాలు కుదుటపడలేదు. అలాజరిగింది నేనాయన్ని తొలిసారి కలుసుకోవడం. రావుగారు ఆయన్ని కుశలప్రశ్నలడిగి నన్ను పరిచయం చేశారు. ఆయన జేబులోంచి రెండు ఇన్విటేషన్‌కార్డ్సు తీసి యిచ్చి 'మీరు తప్పకుండా రావాలి' అన్నాడు. విషయమేమిటన్నారు రావుగారు, కవరులోంచి కార్డు బయటికితీస్తూ. 'సినిమా తీస్తున్నా' అన్నాడాయన ఛాతీ ఉబ్బిపోతుండగా. మరునాడు శారదా స్టూడియోలో జరగనున్న రికార్డింగ్ మహూర్తానికి ఆహ్వానం అది. ఆయన్ని కూడా కారెక్కించుకుని బయలుదేరాం. ఆయన చెప్పటం మొదలెట్టారు: ఒక పెద్దమనిషి. పూర్వం నాటకాలు ఆడేవాడు, ఆడించేవాడు. మాకీంతోజిల్లో (కావలు) ఒకటి రెండుసినిమాల్లో నటించాడుకూడా. ఆయన వయస్సు సుమారు నలభై సంవత్సరాలు ఇంతవరకూ దానేపుంది. 'ఇంతకీ యేమిటి విషయం' అన్నారు రావుగారు ఆగలేక. 'ఏమిటేమిటి! ఆయనే మన సినిమాకి డైరెక్టరు' అని బాంబు పేల్చాడు కొత్తనిర్మాత! కథ, మాటలు, పాటలూ కూడా అన్నీ ఆ డైరెక్టరే రాస్తున్నాడని కూడా చెప్పాడు. టి. నగర్ లోని ఒక ప్రముఖ హీరోగారి నిర్మాణ సంస్థ కార్యాలయంలో రావుగారికి ఏదోపనివుంటే చూసుకుని వచ్చారాయన. కారు రివర్సు చేస్తున్నారు. మన కొత్తనిర్మాత వెనుక నిలుచుని, 'కాస్త లెఫ్టుకి కొయ్యండిసార్,

—కొరవ 13 వ పేజీలో

మధుర 'కృష్ణ' మనోహర 'కావేరి' మనోజ్ఞ 'కల్యాణి'

నెల్లూరిగేసరికి ఎంతలేదన్నా కనీసం నాలుగు తెలుగుసినిమాలైనా దండెత్తివచ్చి తిరుగులాడాలో యిలా చేరుతున్న ఈ రోజుల్లో, ఎన్నిసినిమాహాళ్ళు వెలసినా కొరతగానేవుంటుంది. నిజానికి అమెరికా వంటి పెట్టుబడిదారీ దేశాలేకాక, సోవియట్ రష్యాలాంటి సోషలిస్టుదేశాలతో పోల్చుకున్నా, సినిమాహాళ్ళ విషయంలోకూడా మనం చాలావెనకపడివున్నామని లెక్కలు తీసిచూపుతున్నారు. ప్రతిపదివేలమందికి ఒక థియేటరనే లెక్కలో లేకపోయినా, మన నెల్లూరునగరానికే కనీసం ఆరైనా సినిమాహాళ్ళయినా అదనంగా అవసరమవుతాయి మరిప్పుడు 'కృష్ణ-కావేరి-కల్యాణి'తో కలిసి మొత్తం పదిహేడు థియేటర్లే అయ్యాయి. అంటే ఇంకొక మూడునాలుగు హాళ్ళనైనా అవలీలగా భరించగలిగేస్తోమత నెల్లూరు నగరానికుందన్న మాట.

'కృష్ణ-కావేరి-కల్యాణి'ని 'త్రిభువన సుందరమైన త్రిభువన సముదాయం'గా వర్ణించారు. త్రిభువనాల సంగతేమోగానీ, దక్షిణ భారతదేశం మొత్తమ్మీద అట్లాంటి సినిమాహాలు మరొకటిలేదనిమాత్రం తెలిసినవారు చెప్తున్నారు. అంతకంటే అట్టహాసంగా చెప్పాలంటే, దేశం మొత్తమ్మీద గొప్పవని చెప్పుకోదగిన థియేటర్లలో 'కృష్ణ-కావేరి-కల్యాణి'కి ముందువరసలో స్థానమివ్వతీరాలి. కీ. శే. మాగుంట రాఘవరెడ్డిగారి కుమార్లు - శ్రీ సుబ్బరామరెడ్డి శ్రీ శ్రీనివాసులురెడ్డి, శ్రీ సుధాకరరెడ్డి - ముచ్చటగా నిర్మించిన ఈ మూడు సినిమాహాళ్ళు ఎంతవైభవంగా వున్నాయో, మొన్న 27 తేదీజరిగిన వాటి ప్రారంభోత్సవంకూడా అంత వైభవోపేతంగానే జరిగింది.

రాఘవ సినీకాంప్లెక్సు పేర నిర్మించిన ఈ థియేటర్ త్రయం నిజానికొక యాత్రా స్థలమనే చెప్పవచ్చు. లోపలికి పోయి

> రాఘవ సినీకాంప్లెక్స్
> ప్రారంభోత్సవం

సినిమా చూసినా చూడకున్నా, థియేటర్ను చూస్తేచాలు, కన్నులపండుగగా వుంది. గతవారం ఆ రైల్ అనుబంధంలో చదివారుకదా! ఆ వర్ణనల్లో అతిశయోక్తులేమీ లేవు. అంత సుందరమైన భవనం, సకల సౌకర్య సమన్వితమైన కళామందిరం చాలాచాలా అరుదు. దేవేంద్రభవనం ఎట్లా వుంటుందో మనకు తెలియదుగానీ, దానికేమాత్రం తీసిపోదేమో ఇది! ఒక్కొక్క మంచిపీక్ మాదిరి వెచ్చించడమేకాదు (కోటి రూపాయలు); మంచి కళాభిరుచికూడా కలిగి నిర్మించిన అధునాతన శిల్పకళా భవనం అది. ఈ భవన సముదాయం నిజంగానే నెల్లూరు నగరానికొక నూతన శోభ. అందులో కృష్ణ మధురం; కావేరి

—కొరవ 13 వ పేజీలో

Is Tailoring Your Problem ???

TRY

Satguru Tailors

TRUNK ROAD - NELLORE

Specialists in

JEANS, JACKETS, TROUSERS & SUITS

Dealers in

SUITINGS, SHIRTINGS AND

FULL RANGE OF JEANS MATERIALS.

YUSUFF DRESSES

యూసఫ్ డ్రెస్సెస్

19, జలగం వెంగళరావు బిల్డింగ్స్.

ట్రంకురోడ్ - నెల్లూరు

ఫోన్ : 1886.

పలువిధములైన రెడీమేడ్ దుస్తులు, గౌన్లు, మాక్సీలు మినీ ఫ్రాక్స్, స్ట్రైప్‌లాగ్, బాబా సూట్సు లంగాలు, బనియన్లు, స్కూల్ యూనిఫారములు సరికొత్త రకములు, అధునాతన డిజైనులలో వివిధ వయస్సులలోని వారికి అందుబాటులో లభించును.

హోల్‌సేల్ ధరలకుకూడా మావద్ద లభించును.

కిడ్స్ లుంగీలు, మైలేడి బ్రాసియర్సు మా ప్రత్యేకత.

ఒకసారి విచ్చేయండి!



మొల్ల జయంతిలో డాక్టర్ రావి భారతి

ఈనాటి రచయిత్రులు ఊహల్లో విహరిస్తున్నారు!

"ఒక చేతితో వంటకాలు చేస్తూ, మరొక చేత్తో నవలలు రాసి పడేస్తున్నారనే అపవాదు ఈనాటి 'నవలామణుల' మీదవుంది"

మొన్న 18 తేది నెల్లూరు పురమందిరంలో ఆర్. ఎస్. రెడ్డిగారి పుట్టినరోజు వేడుకలలోభాగంగా జరిగిన మొల్లజయంతిలో డాక్టర్ రావి భారతిగారన్నమాటలివి. తెలుగులో డాక్టరేట్ పట్టంపొంది హైదరాబాదులో పింగళి వెంకట్రామరెడ్డి మహిళా కళాశాలలో అధ్యాపకురాలుగా వుంటున్న భారతిగారు 'నవలా రచయిత్రి' ఔనో కాదో తెలియదుగానీ, స్పష్టమైన అభ్యుదయభావాలుగల్గిన విదుషీమణి. బహుశా, తెలంగాణా విప్లవవీరుడు, కమ్యూనిస్టు నాయకుడూ అయిన రావి నారాయణరెడ్డిగారి కుమార్తె కావడంవల్ల, ఆమెకు అభ్యుదయభావుకత్వంకూడా వారసత్వమయిందేమో!

ఆధునిక తెలుగునవలలు, రచయిత్రులనుగూర్చి శ్రీమతి భారతి చక్కని అవగాహనతో ప్రసంగించింది. దేశానికి స్వతంత్రం వచ్చినతర్వాత తెలుగు నవలలలో ఏర్పడిన పరిణామాలను ప్రత్యేకంగా పరిశీలించాలన్నారామె. స్వాతంత్ర్యానంతరం

సభలు-సమావేశాలు

తరం స్త్రీలు కలంపట్టారు. ఇటీవలి ఇరవై యేళ్ళలో ఆధునికమహిళ నవలారచనా ప్రక్రియపై గుత్తాధిపత్యం సాధించగల్గింది. ఈ నాడు లెక్కకుమించినంత మంది స్త్రీలు రచనలు సాగిస్తున్నారు. ఈ దశాబ్దంలో రచయిత్రుల నవలలు రెండువేలకుపైగా విడుదలయ్యాయి. రచయిత్రుల కథలో, సీరియల్సోలేని పత్రికలే కనపడటంలేదు. ఐతే యిదంతా మంచి సాహిత్యమని; రచయిత్రులు ఏమాత్రం సామాజిక స్పృహలేకుండా, ఊహాలోకాలను చిత్రీకరిస్తున్నారని అంటున్నారు. ఇందులో కొంతనిజం లేకపోలేదుగానీ, పూర్తి నిజంమాత్రంకాదు.

రచయితల్లోమాదిరే రచయిత్రుల్లో కూడా రెండు 'వర్గా'లున్నాయి. విస్పష్టమూ, నిష్ఠేజమూ అయిన వాస్తవజీవితాన్నుంచి దైనందిన సమస్యల కాఠిన్యం నుండి దూరంగా వెళ్ళిపోయి, కాలక్షేపం కోసం, జీవితసమస్యలను కాసేపు విస్మరింపచేసేందుకు రచనలు చేసేవారు కొందరు. అనుభవాలలోతుల్ని స్పృశించి సామాజిక వాస్తవాలను శాస్త్రీయ దృక్ప

—కొరవ 10వ పేజీలో



కస్తూరిదేవి విద్యాలయం ప్రధానోపాధ్యాయిని పి. సావిత్రిదేవి కుమారుడు రమేష్‌చంద్ర ఎం. ఎస్. సి., నాయుడుపేట ఎ. పి. టి. ఒ. శ్రీ చలపతిరావు కుమార్తె మంజుల ఎం. ఎ., వీరి వివాహం 2 తేది నెల్లూరులో జరిగింది.

పెండ్లిండ్లు

సంయుక్త-సుబ్బరామరెడ్డి

శ్రీ అమాన వెంకటసుబ్బారెడ్డి తనయ సంయుక్త: కనుపర్తిపాడు శ్రీ ఎస్. వెంకటశేషారెడ్డి కుమారుడు, ఉప్పల్ [హైదరాబాదు] గనుల కన్సల్టింగ్స్ లిమిటెడ్ పర్సనల్ ఆఫీసరు సుబ్బరామరెడ్డి బి.ఎస్‌సి., బి.ఎల్., డి.పి.ఎమ్.ఎల్. వివాహం 4 తేది శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో జరిగింది.

పద్మజ-సుబ్బారెడ్డి

నరిగొండ, శ్రీ గండవరపు వెంకట రెడ్డి పుత్రుడు వెంకటసుబ్బారెడ్డి, అల్లూరు శ్రీ దేగా వెంకారెడ్డి పుత్రిక పద్మజ

—కొరవ 10వ పేజీలో

Admissions going on for

B.SC.	INTER	S.S.C
Maths/Phy.	Oct /Nov.	March

Coaching Classes Ambitious students will be thoroughly prepared for 1981 entrance exams and Talent Search Test from now on besides regular coaching. Join now.

Sri Vani Tutorial
COLLEGE,
21-46, Balaji Nagar, Nellore-2
Principal : D. V. RAU, M.A.,M.Sc ,




ఎగ్రోమిన్ పంటదిగుబడిని అదా అయిన రేటులో 20% గానీ అంతకు మించిగానీ పెంపొందిస్తుంది. దీనిలోని ఛిలేటెడ్ పైరు మొక్కల పోషకాహారమే అందుకు కారణం.

Grant:51:TL

★ అన్నిపైరులకుపనికివచ్చు 'ఎగ్రోమిన-సాయిల్ అప్లికేషన్-ఫార్ములా' 10 కిలోల సంచులలో కూడా లభించుచున్నది.
బ్రాంచి:
98, కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, బాలనగర్, హైదరాబాదు - 500 037

జాండీస్ (పసిరికలు), లివర్ మరియు స్ప్లీను వ్యాధులకు-
జమ్మివారి లివర్‌క్యూర్



ఈ క్రింద పేర్కొనబడిన పట్టణములలో

జమ్మివారి డాక్టరు ప్రతినెలా ప్రత్యేక తేదీలలో మకాంచేసి, పై వ్యాధులకు తగు సలహాలను, ఔషధములను యిచ్చెదరు. వారిని సంప్రదించి, వ్యాధి నివారణ పొందగలరు.

(1) నెల్లూరు 4 వ తేది పగలు 9 గం. నుండి 12 గం. వ. అజంతా హోటలు ట్రంకురోడ్డు
(2) తిరుపతి 5 వ తేది పగలు 9 గం. నుండి 12 గం. వ. సా. 2 గం. నుండి 4 గం. వరకు హోటల్ భీమాస్ అనెక్స్, రధంవీధి

— హెడ్ ఆఫీసు —
జమ్మి ఫార్మస్యూటికల్స్
—మార్కెటింగ్ డివిజను—
జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
" జమ్మి బిల్డింగ్స్ "
63, రాయపేట హైరోడ్, మదరాసు-600 004, ఫోన్- 72539

కృష్ణ...కావేరి...కళ్యాణి...

(11 వ పేజీ తరువాయి)

మనోహరం, కళ్యాణి మనోజ్ఞం. దేనికదే సాటి!

సరే, ఈ ప్రారంభోత్సవ విశేషాలంటారా! చెప్పనలవికావు. ఆదెక్కడి జనమో, ఇసకేస్తే రాలనట్లు వచ్చారు. ఒక్క థియేటర్ల కోసమే ఆయితే అంత జనం విరగబడరు. 'ఆంధ్రుల ఆరాధ్య నటుడ'ట ఎన్. టి. రామారావు- ఆయన దర్శన భాగ్యం కోసం పచ్చారంతమంది వేలంవెర్రిగా! 'విశ్వవిఖ్యాత నటసార్వభౌముడ'ట. 'విశ్వ' మంటే ఆంధ్రదేశం అని కొత్త అర్థం రాసుకోవాలి మన నిఘంటువుల్లో! నదరు సార్వభౌముడు నెల్లూరు వేంచేసి ఇరవై యేళ్ళయిందట. లేకలేక వచ్చిన ఆ రాకాచంద్రునికోసం వేచివున్న అభిమాన చకోరాలు నగరాన్ని స్వాగత తోరణాలతో అలంకరించి, స్వాగత మంటపాలుకూడా నిర్మించి పెద్ద హంగామా చేశారు.

ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవమైతే, 7 గంటలనుంచే హాలువద్ద జనం మూగిపోయారట. పోలీసులుకూడా అదుపులోపెట్టలేని ఆజనంలోనుంచి తోసుకొని లోపలికిపోయేసరికి తలప్రాణం తోకకు వచ్చింది ఆహ్వానితులకు.

'కృష్ణ'ను శ్రీ ఎన్. టి. రామారావు ప్రారంభించగా, చిత్రనిర్మాత, ఫిలింఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు శ్రీ డి. వి. ఎస్. రాజు ప్రొజెక్టర్ ఆన్ చేశారు; కలెక్టరు శ్రీ టి మునిరత్నం తెరను ఆవిష్కరించారు. 'కావేరి' ప్రారంభం మంత్రి శ్రీ జనార్దనరెడ్డి; ప్రొజెక్టరువని, దర్శకుడు దాసరి నారాయణరావుది; తెర గుంటూరు డి. ఐ. జి. శ్రీ ఎం. వి. భాస్కరరావు. 'కళ్యాణి'ని డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రారంభించారు; తెలుగు చిత్రనిర్మాతలమండలి అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. రెడ్డి ప్రొజెక్టర్ ఆన్‌చేశారు; మునిసిపల్ కమీషనర్ శ్రీ ఇ. రామచంద్రారెడ్డి తెర తొలగించారు. తర్వాత జరిగిన సభను శ్రీ రేబాల దశరథరామరెడ్డి అధ్యక్షించారు. శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి స్వాగతించిన తర్వాత పూలమాలల తతంగం ప్రారంభమైంది. గున్నేనుగు సైజులో వున్నాయి. నల్గురు యువకులు కష్టపడి మోసుకొచ్చి, తమ ఆరాధ్యదైవానికి అలంకరించారు. ఒకటికాదు: అట్లాంటి ఏనుగుమార్కు-మాలలు నాలుగైదు వేశారు. నాలుగువైపులా నల్గురు మోయందే లేపుకరాలేని మాలను ఎన్. టి. ఆర్. ఎట్లామోయగల్గాడంటారా, భీమార్జున రావణాదిబ్రహ్మాది పాత్రలు ధరించినవాడు, అంతమాత్రం మోయకుంటేఎట్లా? పైగా ఓ కేసినిమాలో నాలుగుపాత్రలు అవలీలగా ధరించినవాడు నల్గురుమోసే మాలను భరించకపోతాడా అనే ధీమాతో వేసినట్లున్నారు. మాలలు వెయ్యడంనందేకాదు, కౌగిలింతలు. సాష్టాంగ దండప్రమాణాలు- ఆ కోలాహలం, ఆభక్తి పారవశ్యతచూచి తీరాల్సిందే కాని వర్ణించడానికలవయ్యేది కాదు.

తర్వాత ఉపన్యాసాలు. ఎంతముక్తసరిగా మాట్లాడితే అంతమర్యాద. శ్రీ జనార్దనరెడ్డి దగ్గర్నుంచి సినిమేతరులందరూ ఆమర్యాద పాటించారు. చిట్టచివర్న సరే, ఎన్. టి. ఆర్ గారు అనర్గళంగా ప్రసంగించారు. తనమీదజనం చూపుతున్న ప్రేమాభిమానాలకు పదేపదే 'కృతజ్ఞత' ప్రకటించారు. ఆ అభిమానంతోనే తాను ముప్పయ్ ఏడేళ్లుగా తెరమీద నిలవగల్గానని; మరొక ముప్పయి ఏళ్లు ఉన్నంటూ వుండగలనని(ఆయ్యో

బాబోయ్!) హర్షధ్వానాలమధ్య ప్రకటించారాయన.

సభాకార్యక్రమం యావత్తూ శ్రీ ఎం. ఎస్. రెడ్డి దర్శకత్వంలో జరిగింది; 'జ్యోతిచిత్ర' సంపాదకుడు శ్రీ తుర్లపాటి కుటుంబరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. చివర్న శ్రీ సిద్దవరపు మధుసూదనరెడ్డి వందనాలతో సభముగిసింది.

ముక్తాయింపు-

'దర్శక కేసరు'లు, "విశ్వవిఖ్యాతు"లు వేదికనలంకరించిన నదరుసభలో ఆమూలం, సాధ్యప్రేక్షకుల మధ్య యిరుక్కొని కూచున్న దెవరోగాదు- సత్యజిత్‌రే కోవకు చెందినవారు, కన్నడ సినిమాలో కొత్త తరంగం లేపినవారు, జాతీయ బహుమతి పొందినవారు, అంతర్జాతీయ చిత్రోత్సవాలలో ప్రశంసలందినవారు- "పరాధి"- శ్రీ తిక్కవరపు పట్టాభిరామరెడ్డి. అయితే అనామకంగా ఎందుకు కూర్చున్నారు? ఆయన "దర్శక కేసరి" కాదుగనుక.

ఉపసంహారం-

ఒకే ప్రాంగణంలో మూడు హాళ్ళను ఇంత పొందికగా, శోభాయమానంగా అమర్చటం ఆంధ్రదేశంలో ఇంకెక్కడన్నా వున్నదా అని ఒక పెద్దమనిషి ఎన్. టి. ఆర్. ను అడిగారు. మంచిమాట చెప్పడానికి మన సొమ్మేంపోయిందో, ఒక నిమిషం ఆలోచించి ఆయనకిట్లా అన్నారు 'చాలా ప్లాన్డ్‌గా కట్టారు!'

★

సినిమా

(11 వ పేజీ తరువాయి)

ఇప్పుడు కాస్త రైటుకి అంటున్నారు. కారు వెనక్కి తిరగ్గానే వచ్చి డోరు తెరచి వెనుక సీట్లో కూర్చుంటూ 'రైట్ రైట్' అన్నారు బిగ్గరగా. మాకు ఏమనాలో తెలియలేదు. దారిలో రావుగారు మర్యాదకోసం అడిగారు. . "రికార్డింగ్‌కి యేర్పాట్లన్నీ పూర్తయ్యాయా" అని. ఆ దేదో ఊపు కొనాలంటకదా, పాట యెక్కించడానికి, (సౌండ్ నెగటివ్!) దానికోసమే పోతున్నా" అన్నాడాయన. 'ఆర్టిస్టుని మాట్లాడడం అయిందా' అని అడిగారు రావుగారు. 'పాటగాళ్ళ వంగలేనా, బెజవాడ నుంచి ఇద్దరు పాటగాళ్ళని తెచ్చాంలే! బ్రహ్మాండంగా పాడతారు. మ్యూజిక్ డైరెక్టరు, ఎవరో రామకృష్ణ, సుశీల అంటున్నారు. ఆ శ్వాదే నాకనుమానంగా వుంది, ఒకసారి పాడించి చూద్దామయ్యా అంటే, అక్కట్టావచ్చి పాడరండీ అన్నాడు మూజిక్కాయన. ఇలా సాగింది మా సంభాషణ.

మరునాడు శారదాస్టూడియోకి వెళ్ళాం. రికార్డింగ్ రోజన్నమాట. మన నిర్మాత ఎదురొచ్చి సాదరంగా ఆహ్వానించాడు మమ్మల్ని. డైరెక్టరుగారినిచూడాలని నాకు మహాకుతూహలంగావుంది. ఉండబట్టలేక అడిగాను. "అరెరె, డైరెక్టరుగారికివరి చయంచేయడం మరిచిపోయా" అంటూ "అదిగో ఆడకూసున్నారు" అంటూ దూరంగా చూపించారు నిర్మాతగారు. ఆ వైపునరిచాం ముగ్గురమూ. ముతక ఖద్దరు లాల్చీ, పంచెవేసుకొని ఒకమామిడిచెట్టు కింద, నాపరాయి బెంచీ మీద గొంతు కూర్చుని పొగాకుకాడ చీల్చుకొని చుట్ట చుట్టుకొంటున్నారొక వయోవృద్ధుడు! కళ్లజోడులోనుంచి కళ్ళెత్తి చూశాడు మమ్మల్ని. ఆయనకి సరిగ్గా చూపు ఆనదని చూస్తూనే తెలుస్తోంది- అందరూ కొత్తవాళ్ళతోనే సినిమా తీస్తున్నట్టు చెప్పారు డైరెక్టరుగారు.

ఆ మరునాడు రావుగారు మన లాటీల నిర్మాత మిత్రునికి ఎంతగానో నచ్చచెప్పి రట. ఈసినిమాప్రయత్నంవిరమించమని. ఆలోచిస్తానని వెళ్ళిన పెద్దమనిషి వారం రోజుల క్రితం కనిపించారు. షూటింగు పూర్తయిందని కాని మరొక వారంరోజుల వర్కు వుందని చెప్పారు. బ్లాక్ అండ్ వైట్- కొత్త నటీనటులు, కొత్త టెక్నీషియన్సు: ఖర్చెంతయిందనడిగితే రెండు లక్షల ముప్పయిఅయిదు వేలన్నారు. మా రావుగారు అదిరిపడ్డారు. లాబ్ లోన్ యూనిట్ ఎవరో మళయాళీయిదట. వాళ్ళకి ముప్పయివేలబాకీ. పాటలు చిత్రీకరించిన నెగటివ్ వాళ్ళదగ్గర వుంది. విడిపించుకో డానికి డబ్బులేదు. ఆ సినిమాలో ఏముందో ఏమిటీలాలో అర్థంకాదు.

ఒక అవగాహనా, పథకమూ, సాధూ లేకుండా యిలా యెందరు నిర్మాతలు జీవితాల్ని (చేతులు కాదు) కాల్చుకొంటున్నారో లెక్కలేదు. ఈజబ్బులమాన్ని ఆపడానికి నిర్మాతలమండలివంటి సంస్థలు గట్టిగా మరొక ప్రయత్నం చేస్తే బావుంటుంది. ★

నవజీవన్‌నగర్

(6వ పేజీ తరువాయి)

విస్తృత ప్రచారంలోవున్న ఒక తెలుగు దినపత్రిక విలేఖరి,మరొకరు కావలినుంచి ఫోటోగ్రాఫర్ను తీసుకెళ్ళి, తిరిగ్గా ఆమె చేత రిహార్సల్స్ చేయించి తీయించిన ఫోటో ఇది. నాటకంలోవలె, ఆమె ఏ మాత్రం విడియం లేకుండా ఆ వేషాలెల్లా వేసిందో, వాళ్లెల్లా ఫోటో తీశారో ఆశ్చర్యంగా ఉంది.

పోలీస్ అదుపుతప్పి ప్రవర్తిస్తే, నిరపరాధులను హింసిస్తే, గర్హించవలసిందే, నిరసించవలసిందే! అందులో వెనకడుగు వేయవలసిన అవసరంలేదు. లోగడ అట్లాంటి సంఘటనలు జరిగినప్పుడు వాట్ని నిర్మొహమాటంగా విమర్శించాముకూడా! కానీ ఈ విధంగా అభూత కల్పనతో కాదు: అబద్ధపు ఫొటోలతోకాదు! ఈ నిర్మల విషయం మేము విచారించాము, లోతుగానే విచారించాము ఈ సంఘటనలో పోలీసు ప్రవర్తనను నిరసించిన వ్యక్తే ఆమెమీద ఎటువంటి అఘాయిత్యమూ జరగలేదని చెప్పారు. భర్తను అడ్డుపోతే ఆమెకూ ఒకదెబ్బ తగిలివుండవచ్చు; పోలీసులు తిట్టివుండవచ్చునని చెప్పారు. అంతకుమించి విపరీతంగా కొట్టడంకానీ, అమె వృహ కోల్పోవడంకానీ లేదని తెలిసింది.

మరి ఈ తప్పుడు ఫోటోను ప్రచారంలోకి ఎందుకు తెచ్చినట్లు! ఫొటో తీయించినవారిలో ఒకవ్యక్తి ఉద్దేశాన్ని, తతంగాన్ని అర్థంచేసుకోగలం; కానీ దినపత్రికావిలేఖరి కెందుకొచ్చిందీ దురద! ఎందుకోసం ఈ అబద్ధపువార్తను సృష్టించడానికి ప్రయత్నించారు! ఏదైనా అక్రమం అన్యాయం జరిగినప్పుడు దాని నిజానిజాలు సమగ్రంగా తెలుసుకొని యథాతథంగా చిత్రించడం, విమర్శించడం సముచితం కానీ, ఈవిధంగా లేనిఘటన సృష్టించడం ఏమనాలి!

'అయ్యో ఫోటోకే యిట్లాఅంటున్నారే, 'హిందు' వంటి గౌరవపత్రికలో ఆ స్త్రీని వివస్త్రనుచేశారని వార్తవచ్చిందే, దాని కేమంటారు" అని మీరడగవచ్చు. ఏమి చెప్పమంటారు!

○ ○ ○

జయపాల్ అనే వ్యక్తి సంఘసేవకుడని, అధికార్లతో సత్సంబంధాలు కలిగిన "వాడనే పరిచయం పుంది. వారి దృష్టిలో "సంఘం" అంటే ఏమిటమో మాకు తెలియదు. ఐనా వారుచెప్పేది నిజమేనను కొందాం; మరి ఆయనపేరు చెప్పి తే వే కావలి హోరులు హడలిపోతున్నారే, ఏందుకన్నా? ★

కావలెను

కండిషనులోవున్న పీణలు, గిటార్లు కావలెను. అమ్మదలచినవారు పూర్తి వివరములతో ఈ క్రింది చిరునామాకు తెలుపండి.

మేనేజరు
పినాకిని సూపర్ మార్కెట్
నెల్లూరు. ఫోన్ : 1234

వేలం నోటీసు

నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేటలో వేంచేసియున్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానము జాగాకు, సూళ్ళూరుపేట టవున్ దేవాంగవీధిలోయుండు 22½ అంకణముల ఖాళీస్థలమును తే 21-8-80 ది (గురువారం) ఉదయం 11.00 గంటలకు నెల్లూరు యండోమెంట్సుశాఖ అసిస్టెంటు కమీషనరుగారి సమక్షమున నదరు ఖాళీ స్థలమువద్ద బహిరంగ వేలంలో విక్రయించబడును వేలం దరావత్తు రూ 1000/- (వెయ్యి రూపాయలు) చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. హెచ్చు పాటదారు పాట అనంతరం వెంటనే తన పాట మొత్తంలో ¼ వంతు చెల్లించవలెను. ఇతర షరతులు వేలం సమయములో తెలియపరచబడును.

-ఆర్. రాఘవరెడ్డి బి. ఏ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
సూళ్ళూరుపేట తేది 24-7-80.

ప్రకటన

నెల్లూరు జిల్లా ఉందుకూరు పేట తాలూకా సౌతు ఆములూరు గ్రామ కాపురస్థుడు రావర్ల రమణయ్యచౌదరి, తన మైనరు కుమారుడు వెంకటేశ్వరప్రసాద్ మైనరు కుమార్తె నిరూప అను యిద్దరు తల్లిలేని బిడ్డలు అయినందున వారిని అలక్ష్యము చేసి, పోషణాదులు జరుపక వున్నందున ఆ మైనరు పిల్లలు నదరు రమణయ్య చౌదరి మేనమామనైన నావద్ద వుంటూ, నేను వారి బాగోగులు విచారించు చున్నాను. రమణయ్య చౌదరిని లోబరచుకొని కరియావుల వజ్రావతమ్మ తన పేర తన యిలాకా వారి పేర ఏవో పత్రములు పుట్టించుకొనుచున్నట్లు తెలియుచున్నది. యావదాస్తి పిత్రార్జితమైనందున రమణయ్య చౌదరి దుర్వ్యసనములకు లోనై పుట్టించుచున్న పత్రములు చెల్లనేరవు వాటిని బట్టి పుట్టే యితర పత్రములు కూడా చెల్లనేరవు. అందువలన యావన్మంది నదరు వజ్రావతమ్మగాని రమణయ్య చౌదరి గాని చెప్పే మోసపు మాటలకు లొంగిపోయి, ఏదైనా కొనుగోళ్ళు వగైరాలు జరిగించుకొనరాదని అట్టివి ఏవియూ చెల్లవని యిందు మూలముగా హెచ్చరించడమైనది.

-రావి వీరవనాయుడు,
సౌతు ఆములూరు.

WANTED
FIELD OFFICER TRAINEES
A COUNTRY WIDE ORGANIZATION REQUIRES FIELD OFFICER TRAINEES ON ATTRACTIVE REMUNERATION TO WORK IN NELLORE, PRAKASAM & CHITTOOR DT. APPLY IN FULL DETAILS ON OR BEFORE 10TH AUGUST '80
ADVT. BOX NO 303
ZAMIN RYOT
NELLORE

మాస్కో
ఒలింపిక్స్
ప్రఖ్యాతిగాంచిన
క్రీడాకారుల సమాఖ్య
[illegible]

విక్రయించబడును

నెల్లూరు జిల్లా, కావలి తాలూకా, కావలి టవున్‌కు 14 మైళ్ళ దూరములో సుక్షేత్రమయిన 14 ఎకరముల చెరువు పారుదల కల్గిన మాగాణి భూమి, 25 ఎకరముల మెట్టభూమి, (పై మొత్తం భూమికి కావలి కాలువ పారుదల వసతి కలదు) 4 ఎకరముల పశువుల బీడు, అన్ని నూతన వసతులు కలిగిన 2 అంతస్తుల మిద్దె ఇల్లు, పశువుల కొట్టాములు, వడ్ల కొట్లు, ఏలాంటి పేచీలు, వరాధీనములు కాకుండా యావత్తు భూకమతము విక్రయించబడును.

– వివరములకు –
బి. వి. రమణారెడ్డి,
అడ్వకేటు - కోవూరు.

నంద్యాల ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
O. P. 4 of 80

1. గడియారం నరసమ్మ 2. గడియారం రామసుబ్బయ్య, 3. గడియారం ప్రణమన్మకాత్రి పుట్ జి. పి. సర్బ్యాత్రే 4. కోడూరు లలితమ్మ, 5. తొగర్చేటి సుబ్బలక్ష్మమ్మ 1 to 3 గుంతనాల, నంద్యాల తా॥. 4) ఆర్. కృష్ణాపురం, ఆళ్ళగడ్డ తా॥ 5) పాణ్యం నంద్యాల తా॥

—అర్జీదార్లు

Vs.

- NIL - -రెస్పాండెంటు

పై నెంబరులోని 1 to 5 అర్జీదార్లు గుంతనాల గ్రామం (నంద్యాల తా॥) గడియారం శంకరయ్యకు వారసులమని ఆతని పేరున వున్న బాకీలు వసూలు చేసికొనుటకు వారసత్వ సర్టిఫికేటుకోరి అర్జీదారులు అర్జీ దాఖలు చేసుకున్నారు. నదరు గడియారం శంకరయ్యకు ఇంకా ఎవరైన వారసులు వున్నయెడల 30-8-1980 తేదీన పగలు 10 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

-జి. వి. సుబ్బారెడ్డి,
అర్జీదార్ల అడ్వకేటు.

Save Petrol : 45 Km. per Litre
Rajdoot Alone Gives



Rajdoot DELUXE

CONTACT
PHONES: OFF. 634 RES 1704

GOLD FIELDS
No. 6 OLD POST OFFICE ROAD
Nellore-3

"మోడర్న్ బిల్డింగ్"

వెల్లూరు టౌన్ సెంటర్లో బృందావనం పెట్రోలు బంకుకు, డాక్టర్ ప్రకాశరావుగారి ఇంటికి సమీపమున్న మూడు 61 అంకణముల స్థలంలో బ్యాంకులకు, ఆఫీసులకు, షోరూములకు వనికివచ్చు "మోడరన్ బిల్డింగ్" కట్టి ఇవ్వ బుద్ధిగలము. ఎవరైనా అవసరమున్నవారు ఈ క్రింది వారిని సంప్రదించండి.

ఫోన్ : 160

ఎ. ఎన్. ఆర్. మూర్తి
S.D.O. క్వార్టర్స్ ఆఫీసు.
పాత స్టేట్ బ్యాంకు ప్రక్కన, బారకాసు, నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ
టెండరు నోటిఫికేషన్

నెల్లూరు ఫర్కిల్ప్లేస్ సమీపంలోగల సుమారు 1.5 ఎకరముల మొంముపేటకూ ఇవ్వ నిమిత్తము పిలువబడిన టెండరులు గడువు ఈ క్రింది విధముగా భర్తీచేయబడును

టెండరులు కొనుటకు ఆఖరుతేది : 7-8-80
పూర్తిచేసిన టెండర్లు చేరవలసినతేది : 8-8-80
(సాయంకాలం 5 గంటలు)

ఎ. వి. రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీరు, అవరేషన్,
ఎ. పి. యస్. ఇ. బి., నెల్లూరు

●●●

దివ్యస్మృతి



గడి నరసా రెడ్డి
ప్రథమ వర్ధంతి

నీ జ్ఞాపకాలను తలచుకొని నీవు లేని లోటు తీరని
ఈ లోకం నుండి నీ ఆత్మ శాంతికై చిరకాలము
జన్మ రాహిత్యముగా నీవు దైవ సన్నిధిన వుండ
వలెనని అనుక్షణమూ ప్రార్థిస్తూ,

గడీ వెంకటసుబ్బా రెడ్డి, సీతమ్మ
కంద్రి - కల్లి

గడి రామచంద్రా రెడ్డి, సోదరుడు
సామంతు రఘురామ రెడ్డి, మామ
సామంతు సుబ్బా రెడ్డి, మామ
సామంతు గోపాల రెడ్డి, మామ

అన్నా రెడ్డిపాళెం.

ప్రథమ వర్ధంతి 4-8-80

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparaju Gari Street, Nellore (AP)